

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## మహా కుంభమేళా భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వం

### - త్రివేణి సంగమంలో పూజలు నిర్వహించిన కోవూరు ఎమ్మెల్యే





**కోవూరు,ఫిబ్రవరి 18ప్రభాతవార్త:** ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో భారతదేశ ధార్మికతేజస్సు ప్రతిభింభిస్తుందని, ఈ కుంభమేళా భారతదేశ ఆధ్యాత్మిక వారసత్వంగా నిలిచిపోతుందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. త్రివేణి సంగమంలో జరుగుతున్న మహా కుంభమేళాలో ప్రత్యేక ప్రార్థనలు చేసిన తర్వాత కుమారుడు అర్జున్‌రెడ్డితో కలిసి పుణ్య స్నానంఆచరించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని, నియోజకవర్గ ప్రజానీకం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ సర్వేశ్వరుడిని ప్రార్థించడం జరిగిందన్నారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం,ఫిబ్రవరి18 ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి మంగళవారం సాయంత్రానికి 771 క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది.జలాశయం పూర్తి సామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయంలో 62.209 టిఎంసిల నీరు నిల్వఉంది. ఎస్ఎఫ్‌సికి 350, ఎన్ఎఫ్‌సికి 650, పెన్నా డెల్టాకు 5000, కండలేరు వరదకాలువకు200 క్యూసెక్కులువంతున నీటిని విడుదలచేస్తున్నారు. ప్రస్తుతం 98.347 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## కొల్లపనాయుడుపల్లిలో తెల్లరాయి మాయంపై చర్యలు ఏవి?





**చేజర్ల ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** చేజర్ల మండలం కొలపనాయుడుపల్లి గ్రామంలో మైనింగ్ స్టాక్‌పాయింట్‌లో అక్రమంగా నిలువ వుంచిన తెల్లరాయి సగానికిపైగా మాయమైందని కథనాలు పలు పత్రికలో ప్రచురితమైనా జిల్లా మైనింగ్ డిప్యూటి డైరక్టర్ మాత్రం కనీసం విచారణకు ఆదేశించకపోడం వింత గొలుపుతుంది . ఈ వ్యవహారంపై సాక్షాత్తు జిల్లా కలెక్టర్‌ని కూడా మైనింగ్ డిప్యూటి డైరక్టర్ సరైనా సమాచారం అందించకుండా తప్పుదారి పట్టిస్తున్నట్లు చర్చి సర్వత్రా కొనసాగుతుంది. ఇందుకు గల కారణాలు అన్వేషిస్తే మైనింగ్ డిప్యూటి డైరక్టర్ గతంలో జిల్లా మైనింగ్ అడిషనల్ డైరక్టర్‌గా ఉన్న సమయంలో ఆస్టాకు పాయింట్ నిర్వహణా తీరుపై పలు ఆరోపణలు వచ్చిన నేపద్యంలో విచారణ జరిపి శ్రీపెనుశిల లక్ష్మీనరసింహస్వామి మినరల్స్ ఏండిఎల్ ఆస్టాక్ పాయింట్‌లో 12 వందల మెట్రిక్ టన్నులు అలాగే శ్రీసూర్య మినరల్స్ ఏండిఎల్ స్టాక్ పాయింట్‌లో 350 మెట్రిక్ టన్నుల తెల్లరాయి నిలువలు ఉన్నాయని నిర్ధారించి వున్నారు. అయితే ప్రస్తుతం ఆ స్టాక్ పాయింట్‌లో 1200 మెట్రిక్ టన్నుల బదులు కనీసం సగం కూడా తెల్లరాయి నిలువులు లేవని ఆవి ఏలా మాయమైందో తెలియడం లేదని ఆగ్రామస్తులు పేర్కుంటున్నారు .మైనింగ్ డిప్యూటి డైరక్టర్ మాత్రం కనీసం ఈ వ్యవహారంపై స్పందించిన దాఖలాలు లేవు. ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలిస్తే మైనింగ్ డిడి మతలబు ఏమిటో బోదపడడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. కనీసం జిల్లా కలెక్టర్ అయినా స్పందించి మాయమైన తెల్లరాయి నిలువలను నిగ్గుతేల్చాల్సి వుంది. ప్రభుత్వానికి వచ్చే ఆదాయ వనరులను కాపాడ్సిన అవసరం ఎంతైనా వుందని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.మంగళవారం పలువురు పాత్రికేయ ప్రతినిధులు మైనింగ్ వ్యవహారంపై మైనింగ్ జిల్లా ఇన్‌చార్జి డిప్యూటి డైరక్టర్ బాలాజీ నాయక్‌ని వివరణ కోరేందుకు ఆయనను ఫోన్‌లో ప్రయత్నంచగా ఏ ఒక్కరికి ఆయన స్పందించకపోవడం గమనార్హం ప్రభుత్వాలు మారినా ఇలా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టే కార్యకలాపాలు మద్దేచగా కొనసాగిండచం కొసమెరుపు .

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోండి : పీడీ నాగరాజ కుమారి



**నెల్లూరు ఫిబ్రవరి 18, ప్రభాతవార్త – కలెక్టరేట్** మంగళవారం డిఆర్డిఏ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 37 మండలాల అధ్యక్షరాళ్ళుతో ఈసీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంనకు డి ఆర్‌డిఏ పిడి వి. నాగరాజ కుమారి హాజరై, ప్రతి సంఘ సభ్యులు సాంకేతికంగా, సామాజికంగా అభివృద్ధి కావడంలో భాగంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస ప్రోగ్రాం గురించి, ఇంటింటికీ సూర్యఘర్ పథకం, దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఎస్‌హెచ్‌జిల,లోకోస్ ట్రాన్సాక్షన్ గురించి,అన్ని మండలాల ఇంటర్నల్ ఆడిట్ గురించి గ్రామాల్లో ఇంకుడు గుంతలు, కిచెన్ గార్డ్‌ల గురించి తెలియజేయడం జరిగింది. ఈ సమావేశంలో డిపిఎం కామాక్షి, ఫైనాన్స్ డిపిఎం రవికుమార్, ఏపీఎం సూరిబాబు, వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఐజి లేఅవుట్స్ స్థలాలపై కలెక్టర్‌తో చర్చించిన నుడా చైర్మన్ కోటంరెడ్డి



**నెల్లూరు, ఫిబ్రవరి 18, ప్రభతవార్త – కలెక్టరేట్** జాతీయ రహదారి సమీపంలో ఉండే ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటిలో ఎంఐజి లేఅవుట్స్ వేసేందుకు సీరియస్ గా దృష్టి పెట్టినట్లు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలి పారు. మంగళవారం ఉదయం నెల్లూరు జిల్లా కలెక్టర్‌తో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎం ఐ జి లేఅవుట్స్ కోసం గుర్తించిన ప్రభుత్వ స్థలాల గురించి చర్చించారు. నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో కూడా లేఅవుట్స్ వేసేందుకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని కోటంరెడ్డి కోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. కలెక్టర్ ఆనంద్ సహకారంతో ఎం ఐ జి లేఅవుట్స్‌ను ఏర్పాటు చేసి అందులో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు కోటంరెడ్డి స్పష్టం చేశారు. దాంతోపాటు అనధికార లేఔట్స్‌ని గుర్తించేందుకు, ఎన్ఫోర్స్మెంట్ టీంను కూడా కలెక్టర్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. కలెక్టర్‌తో భేటీ అనంతరం డిఆర్ఓ విజయభాస్కర్‌ని సైతం ఆయన కలిశారు. ఈ కార్యక్రమంలో నుడా సెక్రటరీ పెంచల రెడ్డి ఉన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందివ్వండి: ఎమ్మెల్యే

- CSR నిధులతో ఇందుకూరుపేట 20 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్ గ్రేడ్
- జొన్నవాడ, రామతీర్థం PHC వైద్య సిబ్బందిని ఆదర్శంగా తీసుకోండి
- జాతీయ స్థాయిలో NQAS అవార్డుకు ఎంపికైన వైద్య సిబ్బందికి అభినందనలు
- ప్రజలకు నిరంతరం అందుబాటులో వుండండి



**కోవూరు,ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకై ప్రభుత్వం ఖర్చు చేసే కోట్లాది రూపాయలు సార్థకం కావాలంటే వైద్య సిబ్బంది సహకారం అవసరమన్నారు కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి.కోవూరు నియోజకవర్గానికి చెందిన జొన్నవాడ, రామతీర్థం PHCలకు జాతీయస్థాయిలో NQAS (నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్) సర్టిఫికేషన్ సాధించిన సందర్భంగా డాక్టర్లు వైద్య సిబ్బందిని ఆమె అభినం దించారు. నెల్లూరు నగరం మాగుంట లే అవుట్ లోని విపిఆర్ నివాసంలో ఏర్పాటు చేసిన వైద్య సిబ్బంది అభినందన సభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గారు మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో వున్న 58 PHC లకు గాను 2023 మరియు 2024 సంవత్సరాలలో వరుసగా కోవూరు నియోజకవర్గానికి చెందిన జొన్నవాడ, రామతీర్థం PHC లకు జాతీయ స్థాయిలో NQAS(నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్) సర్టిఫికేషన్ దక్కడం గర్వంగా వుందన్నారు. అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో వైద్య సేవలందించి జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న జొన్నవాడ, రామతీర్థం పిహెచ్‌సిల పనితీరును ప్రభుత్వ ప్రాధ మిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ఆదర్శంగా తీసుకొని పని చేయాలని సూచించారు. ప్రభుత్వ హాస్పిటల్స్‌కు వచ్చే పేదల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించాలని ఆమె డాక్టర్లకు సూచించారు. తాను కోవూరు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యాక నిరంతర ఆకస్మిక తనిఖీలతో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందిలో మార్పు వచ్చిందన్నారు. CSR నిధులతో ఇందుకూరుపేట 20 పడకల ఆసుపత్రిని 50 పడకలకు అప్ గ్రేడ్ చేస్తున్నట్టు ప్రకటించారు. బుచ్చి కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో 10 లక్షలు ఎంపి నిధులు వెచ్చించి మార్చురి నిర్మిస్తున్నట్టు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రామతీర్థం, జొన్నవాడ PHC కి చెందిన డాక్టర్ అమరేంద్ర రెడ్డి, అహమద్ బాషాలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలపాటి గెలుపుకు సమిష్టి కృషి అవసరం



**కోవూరు,ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** చిలకలూరిపేటలోని చైతన్య, నారాయణ కళాశాలల్లో మంగళవారం ఉపాధ్యాయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశం కల్పించేందుకు పెట్టుబడులను తీసుకొస్తున్నట్లు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దినేష్‌రెడ్డి తెలియజేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయగా.. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగావకాశాలను కల్పించే దిశగా కృషి చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఉపాధ్యాయులను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు, బీజేపీ కన్వీనర్ జయరామ్, జనసేన కన్వీనర్ రాజా రమేష్, కోఆర్డినేటర్ నెల్లూరు సదాశివ, నాగేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### - టిడిపి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** ఉమ్మడి నెల్లూరు జిల్లాలో షుమారు 6 లక్షల ఎకరాలలో రైతులు వరి సాగు చేసియున్నారు 20 లక్షల టన్నుల వరి ధాన్యం దిగుబడి రానుంది ప్రభుత్వం వెంటనే స్పందించి యుద్ధప్రాతిపదికన ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని టిడిపి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి కోరారు.
ఈవిషయాన్ని ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు ఆయన తెలిపారు.రైతు నాయకులు జాయింట్ కలెక్టర్ దృష్టికి కూడా తీసుకొని వెళ్ళడం జరిగిందని ఆయన చెప్పారు. గూడూరు,నాయుడుపేట,సూళ్ళూరుపేట ప్రాంతంలో ఇప్పటికే వరి కోతలు ప్రారంభం అయ్యాయి. జిల్లాలో మార్చి మొదటి వారం నుండి ధాన్యం ముమ్మరంగా రావడం జరుగుతుంది. ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ప్రధానంగా గోనె సంచులు, మాయశ్చర్ మిషన్లు,రైసు మిల్లులు యజమానులు దగ్గర బ్యాంకు గ్యారెంటీలు,ధాన్యం తరలించడానికి లారీ ట్రాన్స్‌పోర్టర్స్,కోనుగోలు కేంద్రాల వద్ద సిబ్బంది మరియు హామాలీలు,కోనుగోలు కేంద్రాల వద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. రైసు మిల్లులకు ధాన్యం శాంపిల్ పంపకుండా సివిల్ సప్లయ్ శాఖ వారు శ్యాంపిల్ చెక్ చేసి ధాన్యం సేకరించాలని ఆయన కోరారు. ఇ–క్రాపింగ్ బుకింగ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. నెల్లూరు జిల్లాలో ధాన్యం టార్గెట్ ఎంతో వివరించవలసిందిగా కోరారు. ధాన్యం రేటు ఎమ్,ఎస్,సి రేటుకి క్రిందకి పోయినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆమార్జిన్‌ని బోనస్ రూపంలో రైతులకు ఇప్పించుటకు రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారస్ చేయవలసిందిగా కోరారు. బియ్యం 160 దేశాలలో కొరత వున్నది. రైసు ఇతర దేశాలకు ఎక్స్ పోర్ట్ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే రైతుకు మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తుందని అన్నారు. తద్వారా రైతులు లాభపడతారని ఆయన సూచించారు. పాలకులు,అధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

## ఖాళీ స్థలాల యజమానులకు నోటీసులు ఇవ్వండి కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అపరిశుభ్రంగా ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించి జంగిల్ క్లియరెన్స్ కోసం ఆయా స్థలాల యజమానులకు నోటీసులు జారీ చేయాలని కమిషనర్ సూర్యతేజ వార్డు సచివాలయ అడ్మిన్ కార్యద ర్శులను ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్ష ణలో భాగంగా మంగళవారం స్థానిక 26 వ డివిజన్ చంద్రమౌళి నగర్, వేదయపాలెం రైల్వే స్టేషన్ రోడ్డు, మోర్ సూపర్ మార్కెట్ రోడ్డు, త్యాగరాజ నగర్, పరిసర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఖాళీ స్థలాల యజమానుల వివరాలను సంబంధిత సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం నుంచి సేకరించాలని, స్థలాల యజమానుల ద్వారానే జంగల్ క్లియరెన్స్ చేయించి వేకంట్ ల్యాండ్ టాక్స్ వసూలు చేయాలని ఆదేశించారు.నగర పరిధిలో ఉన్న రైల్వే ట్రాక్ కు అనుసంధానంగా పచ్చదనాన్ని పెంపొందించేందుకు, పారిశుద్ధ్య నిర్వహణ, దోమల వ్యాప్తి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి రైల్వే శాఖ అధికారులతో చర్చించాలని అధికారులకు సూచించారు. డివిజన్ వ్యాప్తంగా గతం నుంచి ఫ్లోర్ పాయింట్లుగా వాడుతున్న ప్రదేశాలను గుర్తించి నగరపాలక సంస్థ హెచ్చరిక బోర్డులను ఆయా ప్రాంతాల్లో పెట్టాలని ఆదేశించారు. అన్ని డ్రైనేజీ కాలువలలో పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు నిరంతరం జరిగేలా పర్యవేక్షించాలని అధికారులను కమిషనర్ ఆదేశించారు. వీధి దీపాల సమస్య లేకుండా ప్రతి విద్యుత్ స్తంభానికి లైట్లు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ఎక్కువ వెలుగులు ఇచ్చే హై మాక్స్ లైట్లు అమర్చాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, సచివాలయాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 21 నుండి మూలాపేట మూలస్థానేశ్వరాలయంలో బ్రహ్మోత్సవాలు



**నెల్లూరు,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త –విద్య** శివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకుని నగరంలోని స్థానిక మూలాపేటలోని భువనేశ్వరి సమేత శ్రీ మూలస్థానేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవ వేడులకు ఘనంగా నిర్వహించేందుకు అన్నీ ఏర్పాట్లు పూర్తిచేయ్యాలని ఆర్డీఓ ఎన్ఎస్ అనూష పేర్కొన్నారు. మంగళవారం స్థానిక మూలాపేట శివాలయంలో శివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ సమన్వయ కటిమి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతు ఈనెల 21 నుండి మార్చి 5 వరకు బ్రహ్మో త్సవాలు జరుగనున్నాయన్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు విషేషంగా హాజరు అవుతారని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయ్యాలన్నారు. అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కార్పోరేషన్ సిబ్బంది ఆలయ పరిసరాలను శుభ్రంగా ఉంచటం, మంచినీరు. చలివేంద్రాలు, బ్లీచింగ్ పౌడర్, మురుగు కాలువల నిర్వహణ వంటివి చేపట్టాలన్నారు. కోనేరును శుభ్ర పరచటంతోపాటూ ప్రత్యేకంగా దీపాలంకరణ చేయించాలన్నారు. శాటినేషన్ సిబ్బంది మూడు షిష్టుల్లో పనిచేసి భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చూడాలన్నారు. పోలీస్‌శాఖ వారు భద్రతను కట్టుదిట్టం చేయ్యాలని, ముఖ్యంగా రథోత్సవం రోజున అవాంచనీయ సంఘటనలను జరుగకుండా రోప్ పార్టీలను ఏర్పాటుచేయ్యాలన్నారు. రోడ్డు నిర్వహణ శాఖ అధికారుల రథోత్సవానికి రోడ్డు గుంతలు లేకుండా చూడాలన్నారు. వైద్య, విద్యుత్, అదికారులు అన్నీ పరిస్థితులను ఎదుర్కొనేందుకుసిద్ధంగా ఉండాలని కోరారు. అనంతరం బ్రహ్మోత్సవానలు సంబందించిన వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ సింధుప్రియ, దేవాదాయశాఖ సహాయ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, జిల్లా వైద్యశాఖఅధికారి డాక్టర్ సుజాత, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆలయ ఈఓ శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయాల పిక్స్‌డ్ డిపాజిట్‌ల జోలికెళ్తే కఠినచర్యలు

### నిబంధనలకు కఠినతరం చేసిన ప్రభుత్వం

**వలేటివారిపాలెం ఫిబ్రవరి 18ప్రభాతవార్త** రాష్ట్రంలోని దేవాలయాల ఫిక్స్‌డ్‌డిపాజిట్ సొమ్మును పలువురు ఈవోలు ఇష్టారాజ్యంగా విత్‌డ్రా చేయడాన్ని ప్రభుత్వం నిలువరించింది.దేవాదాయశాఖలో చాలా మంది ఈవోలు,ఏసీలు,డీసీలు తమ ఇష్టారాజ్యంగా నిధులు వినియోగిస్తున్నారు.పిక్స్‌డ్ డిపాజిట్స్‌ను ప్రభుత్వానికి తెలియకుండా విత్‌డ్రా చేస్తున్నారు.ఈ సమాచారం గమనించిన ప్రభుత్వం నిబందనలు కఠినతరం చేసింది. అక్రమాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించింది.ఈ మేరకు దేవాదాయ శాఖ కమీషనర్ కె.రామచంద్రమోహన్ సర్కులర్ జారీ చేశారు.దేవాలయ ఆస్తుల పరిరక్షణలోబాగంగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొంది.దీంతో ఆలయాల పిక్స్‌డ్ డిపాజిట్‌లను ఈవోలు ఇతర ఉన్నతాధికారులు ఇష్టారాజ్యంగా వాడుకోవడానికి వీల్లేకుండా చేసింది.కమీషనర్ అనుమ తులు లేకుండా ఎఫ్‌డీలు విత్‌డ్రా చేస్తే ఈవోలతోపాటు సంబందిత ఉన్నతాధికారులపై కూడా చర్యలు తీసుకునేలా నిబందనలు మార్చేసింది.

**ఈవోలకు లోన్లు, కమీషన్‌లు, గిఫ్టులు:**ఆలయాల్లో ఎఫ్‌డీలపై ఏమిజరుగుతుందో సకాలంలో తగిన సమాచారం కమీషనర్‌కి అందడంలేదు.ఆడిట్ లేదా ఎవరైన పిర్యాదుచేస్తేకాని తెలియడం లేదు.కూటమి ప్రభుత్వం వచ్చిన ఆరు నెలల్లోనే గుంటూరు, కృష్ణాజిల్లాలోని 10 దేవాలయాల ఈవోలు ఎఫ్‌డీలను ఎన్‌క్యాష్ చేసినట్లు ప్రభుత్వానికి పిర్యాదులందాయి.ఈ నిధులను దుర్వినియోగం చేసినట్లు ఆరోపణలు వచ్చాయి.ఎఫ్‌డీలు రెన్యువల్‌కి రాగానే కమీషన్‌లు,లోన్లు,గిఫ్టులుకోసం బ్యాంకులను మార్చే స్తున్నారు.ఇలాంటివారిని కట్టడిచేయడానికిదేవాదాయశాఖ ప్రత్యేకదృష్టిసారించింది. ఇకపై పిక్స్‌డ్ డిపాజిట్‌లను ఉపసంహారణలకు వీలులేకుండా ప్రత్యేక సర్కులర్ జారీ చేసింది.

**నిబంధనలు ఎలా అంటే:**ఫిక్స్‌డ్ డిపాజిట్‌లను ఎలా సంరక్షించాలనే విషయమై స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది.ఈవోలేకాదు,అసిస్టెంటు కమీషనర్‌లు,డిప్యూటీ కమీషనర్‌లు,జాయింట్ కమీషనర్‌లు కూడా ఎఫ్‌డీలను విత్‌డ్రాచేయడానికి వీలులేకుండా చేసింది.6ఎ,6బి,6సి ఆలయాల ఈవోలతోపాటు ఆర్జేసీ,డీసీ,ఏసీ పరిధిలోని ఆలయాల ఎఫ్‌డీలకు సంబందించిన రిపోర్టును ఏటా మార్చి 31వ తేదీ నాటికి కమీషనర్ కార్యాలయానికి అందచేయా లి. అలాగే భూముల అమ్మకం, వేలంపాటల వివరాలు, రోజువారీ జరిగే ఆర్ధిక లావాదేవీలు,హుండీల ఆదాయ వివరాలు,సిబ్బంది జీత భత్యాల వివ రాలు,అన్నదానం వివరాలు,ఇతరత్రా విరాళాలు ఇ లా ప్రతి ఒక్కటి కమీషనర్‌కి రిపోర్టు చేయా లి.ఆలయానికి సొమ్ము జమ అయిన వెంటనే బ్యాంకులో జమచేయాలి.రెన్యువల్‌కి వచ్చిన ఎఫ్‌డీల విషయంలో ఎన్‌క్యాష్‌చేసి మరలా డిపాజిట్సి చేయాలి.6సి ఆలయాలకు ఎఫ్‌డీలు ఆలయాల ఈవోలు మరియు జిల్లా ఏసీలపేరున,6ఏ,6బి ఆలయాల ఎఫ్‌డీలును ఈవోతోపాటు డిప్యూటీ కమీషనర్,జాయింట్ కమీషనర్‌ల జాయింట్ అకౌంటులో జమ చేయాలి



**మాలకొండ డిపాజిట్సి :**రూ.42కోట్లు. నెల్లూరు జిల్లా వలేటివారిపాలెం మండలంలోని మాలకొండనందలి శ్రీమాల్యాద్రి లక్ష్మీనరసింహాస్వామి దేవాలయంలో ఇప్పటికే సుమారు రూ.42కోట్లు డిపాజిట్స్ ఉన్నట్లు సమాచారం.ఇవి కాక ప్రతి శనివారం సరాసరిన రూ.8లక్షలు,ప్రతి మూడు నెలలకొకసారి హుండీల ద్వారా సుమారు రూ.1.కోటి దా కా వెరసి సుమారు రూ.10కోట్లు, వేలం పాటల ఆదాయం,భూముల కౌలుఆదాయంతో కలిపి ఏడాదికి రూ.15కోట్లు దాకా ఆదాయం సమకూరుతుందని సమాచారం.

## ప్రార్ధనా మందిరం వల్ల ఇబ్బందులు తహసిల్దారుకి వినతి



**మనుబోలు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** మనుబోలు బిసి కాలనీలో ఎటువంటి అనుమతులు లేకుండా ప్రార్ధన మందిరాన్ని ఏర్పాటు చేశారని సమృత సేవా సంస్థ ద్వారా బిసి కాలనీ వాసులు మండల తహసిల్దారు సుబ్బయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతు 20 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేసిన బిసి కాలనీలో ప్రభుత్వ ద్వారా లబ్ది పొంది గృహాన్ని నిర్మించుకొని ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా పెద్ద శబ్దములు వచ్చేలా మైకులు అమర్చి ప్రార్ధన నిర్వహిస్తున్నారని తెలియజేశారు. ఈ అర్జీపై సానుకూలంగా స్పందించిన తహసిల్దారు విచారించి సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో సమృత సేవా సంస్థ మండల కన్వీనర్ ఆలూరు రాము, ధర్మప్రచారక్ గణపతి,చల్లగిరి ప్రసాద్,కసుమూరు శ్రీనివాసులు తదితరులు పాల్గోన్నారు.

## క్యారీ లీజుపై అభ్యంతరాలు తెలిపిన గ్రామస్తులు



**సీతారామపురం ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని సింగారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం క్యారి లీజుకు ఇవ్వాలని ఆర్‌డిఒ పావని గ్రామ సభను నిర్వ హించారు.ఇండో సోలార్ ప్రవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిదులతో కలిసి గ్రామ సభను నిర్వహి ంచారు.గ్రామస్తులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తు మేము దీనికి అంగీకరించబోమని వెంటనే రద్దు చేయాలని గత ప్రభుత్వం లో కూడా ఇదే విధంగా గ్రామ సభను నిర్వహించనప్పుడు అభ్యంతరాలు తెలియజేశామని గ్రామస్తులు తెలిపారు. వెంటనే అర్జీరూపంలో ఆర్‌డిఒకి అందజేశారు.ఈవిషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఆర్‌డిఒ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ ఎం బాస్కర్ తదితరులు పాల్గోన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు జ్ఞాన జ్యోతి పై శిక్షణ



**బుచ్చి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం డివిఎన్ఆర్ హైస్కూల్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలకు ఎంఇఒ పి.ఇ రత్నం నేతృత్వంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శకుంత జ్ఞాన జ్యోతి పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహి ంచారు.ఈకార్యక్రమం 6 రోజులు పాటు నిర్వ హించడం జరుగుతుందని ఆమె తెలిపారు. జ్ఞాన జ్యోతి 120 రోజులు సర్టిఫికేట్ కోర్సు గురించి అంగన్‌వాడీ కార్యకర్తలకు వివరించడం మరియు సాల్ట్ కార్యక్రమం లో భాగంగా సభ్యులు వారి పాత్రులు మరియు వారి బాద్యతల గురించి తెలియజేయడం జరిగింది. జాతీయ విద్యావిధానం,ఎన్‌టిఎప్, నిపుణ్ భారత్ మిషన్ గురించి వివరించారు. అంగన్‌వాడీలకు ఇసిసి ప్రాముఖ్యత గురించి వివరించారు. బాల్యారంభ సంరక్షణ మరియు విద్య కార్యక్రమాలకు గురించి తెలియజేశారు. 0 నుండి 3 సంవత్సరాలు,3 నుండి 6 సంవత్సరాల పిల్లల లక్షణాలు,మెదుడు అభివృద్దిని చేసే అంశాల గురించి తెలియజేశారు.శిక్షకుడుగా ప్రసాద్ వ్యవహారించారు.ఈకార్యక్రమంలో మల్లేశ్వర్‌రెడ్డి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గోన్నారు.

## విద్యార్ధుల్లో బాల్యంనుంచే నైతికతోకూడిన జీవిత విలువలను పెంపొందించాలివేమన జయంతిసభలో పలువురు వక్తలు



**కావలి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :** విద్యార్థుల్లో బాల్యంనుంచే నైతిక, సామాజిక జీవిత విలు వలను పెంపొందించడమే వేమన జయంతి ముఖ్య ఉద్దేశమని పలువురు వక్తలు తెలి పారు. కావలి పట్టణ రామ్మూర్తిపేటలోని కల యిక విజ్ఞానకేంద్రం ప్రాంగణంలో మంగ ళవారం వేమనజయంతి వేడుకలు ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కావలి విద్యాశాఖ అధికారి గోవిందయ్య, ముఖ్యవక్త ప్రాసప్రవీణ అన్నదాత మణి, నరేంద్రభారతి పూర్వపు తెలుగు పండితులు జానకిరామ్, విజ్ఞానకేంద్రం ప్రధానబాధ్యులు ఎన్.సాయిరాంప్రసాద్, కన్వీనర్లు యిలింద్ర లావణ్య, జి.రాంప్రసాద్, సలహాదారులు విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు చాకలికొండ శారద, తదితరులు పాల్గొని మాట్లాడారు. తెలుగుభాషలో సామాన్యులకు అందుబాటులో ఉండే సూక్ష్మపదాలతో నీతిని బోధించిన వేమన నిజంగా ప్రజాకవి అని కొనియాడారు. పాఠశాలల్లో తెలుగు ప్రాముఖ్యతను పెంచేలా బోధన ఉండాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తాను నిత్యవిద్యార్థిగా బహుళగ్రంధాలను నిత్యం పఠిస్తూ శతకపద్యాలను విద్యార్థులకు నేర్పాలన్నారు. 5 శతాబ్దాల క్రితం గ్రాంధీకభాషలో ఉన్న గ్రంధాలు సామా న్యులకు అందుబాటులోలేనపుడు వేమన ప్రజాకవిగా సామాన్యులకు చదవగానే భావం అర్ధమై జీవితాలను నీతివంతంగా తీర్చిదిద్దుకునే అవకాశం కల్పించి వేమనశతకాన్ని రచించారన్నారు. నీతిసూక్తుల మణి మాల వేమనశతకమన్నారు. కలయిక విజ్ఞానకేంద్రంలో వేమనశతక పద్య, తాత్పర్యపోటీలు నిర్వహించి వేమనజయంతిని జరపడం ఎంతైనా అభినందనీయమన్నారు. మాతృభాషలో పట్టు ఎప్పటికి అవసరమని గుర్తించాలన్నారు. అమృతపదమైన 'అమ్మ'పదాన్ని మర్చిపోరాదని, ఇంగ్లీషు ఎంతనేర్చినా తెలుగును ప్రేమిస్తూ అభ్యసించాలన్నారు. ఉదయం 10 గంటలనుండి రాత్రి 8 గంటలవరకు కలయిక విజ్ఞానకేంద్రం పనిచేస్తుందన్నారు.

**-విజేతలు వీరే...**వేమనపద్యాలు, తాత్పర్యాల పోటీలలోని విజేతలకు బహుమతులు అందచేశారు. సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి కాకతీయ విద్యాలయంలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని లక్షారిద్దికి, 2వ బహుమతి మినర్వాలో 8వ తరగతి విద్యార్థిని ప్రహర్షిణికి, 3వ బహుమతి విశ్వోదయ బాలికల పాఠశాల విద్యార్థిని లావణ్యకు బహుమతులు అందచేశారు. ప్రత్యేక బహుమతి శ్రీ చైతన్యలో 8వ తరగతి విద్యార్థిని మన్వితకు అందచేశారు. జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి జయఉష పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న వాణిమహిత, రెండవ బహుమతి కాకతీయ పాఠశాలల 6వ తరగతి విద్యార్థి ప్రణీత్‌కు, మూడవ బహుమతి విశ్వశాంతి పాఠశాలలో 6వ తరగతి విద్యార్థి వర్షిత్‌కు, ప్రత్యేక బహుమతి జయఉషలో 7వ తరగతి విద్యార్థిని ఎస్.కె.రీనాకు బహుమతులు అందచేశారు. విజ్ఞానకేంద్రం సభ్యులు చవేరా జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి పొందిన వాణిమహితను అభినందించి పెద్దబాలశిక్ష బహుకరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞానవేదిక సభ్యులు జి.హరనాధ్, చవేరా వెంకటరామయ్య, కొల్లా మాధవరావు, నర్సా రెడ్డి, వెంకటేశ్వర్లు, లలిత, ఫాతిమ, నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

## కావలి శివాలయంలో కుంభమాస తిరునాళ్లు

**కావలి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :** కావలి పట్టణంలో వేంచేసిఉన్న శ్రీదుర్గా-భ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి (కావలి శివాలయం) కుంభమాస తిరునాళ్ళ (బ్రహ్మోత్సవాలు) ఈ నెల 20వ తేదీనుంచి మార్చి 2వ తేదీవరకు జరుగుతాయని కావలి శివాలయం వంశపారంపర్య ప్రధానఅర్చకులు ఎఆర్ శశిధర్‌గురుకుల్ మంగళవారం తెలిపారు. 20వ తేదీ శ్రీదుర్గా-భ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామి విశేషఅభిషేకార్చనలు, రాత్రికి అంకురార్పణ, 21వ తేది విశేషఅభిషేకార్చనలు, వాస్తుహోమం, వాస్తుబలి, సాయంత్రం ధ్వజారోహణ, రాత్రికి శేషసేవగ్రామోత్సవం, 22వ తేది విశేషఅభిషేకార్చనలు, హోమం, బలిహరణ, పల్లకీసేవ, రాత్రికి భృంగీశ్వరసేవ, గ్రామోత్సవం, 23వ తేది విశేషఅభిషేకార్చనలు, హోమం, బలిహరణ, పల్లకిసేవ, రాత్రికి హంసవాహనసేవ, గ్రామోత్సవంలు జరుగుతాయని తెలిపారు. 24వ తేది విశేషఅభిషేకార్చనలు, హోమం, బలిహరణ, పల్లకిసేవ, రాత్రికి మృగరాజసేవ, గ్రామోత్సవంలు జరుగుతాయని తెలిపారు. 25వ తేది విశేషఅభిషేకార్చనలు, హోమం, బలిహరణ, పల్లకిసేవ, రాత్రికి రావణేశ్వరసేవ, గ్రామోత్సవం, 26వ తేది మహాశివరాత్రి సందర్బంగా గిన్నెబిక్షహోమం, పల్లకిసేవ, విశేషఅభిషేకార్చనలు, రాత్రికి మహాలింగోద్భవం, నందిసేవ, గ్రామోత్సవాలు జరుగుతాయని, 27వ తేది విశేషఅభిషేకార్చనలు, హోమం, బలిహరణ, పల్లకిసేవ, రాత్రికి కళ్యాణం, ఏనుగుసేవ, గ్రామోత్సవాలు జరుగు తాయని తెలిపారు. 28వ తేది విశేషఅభిషేకార్చనలు, హోమం, బలిహరణ, మధ్యాహ్నం రథోత్స వం, రాత్రికి చంద్రమండలవాహనసేవ, గ్రామోత్సవం, మార్చి 1వ తేది విశేషఅభిషేకార్చనలు, మధ్యాహ్నం త్రిశూలస్నానం, వసంతోత్సవం, రాత్రికి అశ్వసేవ, గ్రామోత్సవం, 2వ తేది విశేషఅభిషేకార్చనలు, మధ్యా హ్నం శివగామినిసమేత ఆనందనటరాజస్వామి సేవాసంఘం సౌజన్యంతో అన్నసంతర్పణ, రాత్రికి తెప్పోత్స వం, ఏకాంతసేవ కార్యమాలు జరుగుతాయని తెలిపారు. 11 రోజులపాటు శివగామినిసమేత ఆనందన టరా జస్వామి సాంస్కృతికసేవాసంఘం సౌజన్యంతో రాత్రివేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని తెలి పారు. భక్తులు 11 రోజులపాటు శ్రీదుర్గా-భ్రమరాంబసమేత మల్లేశ్వరస్వామిని దర్శించుకుని స్వామివార్ల కృ పకు పాత్రులు కాగలరని కావలి శివాలయం వంశపారంపర్య ప్రధాన అర్చకులు ఎఆర్ శశిధర్‌గురుకుల్ తెలిపారు

## ఉర్దూ పాఠశాలను తనిఖీ చేసిన డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్‌షేక్ ఖాజా మొహిద్దీన్



**పొదలకూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా పొదలకూరు మండలం మండల పరిషత్ ఉర్దూ ప్రాథమిక పాఠశాలను ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఉర్దూ పాఠశాలల ఉప తనిఖీ అధికారి షేక్ ఖాజా మొహిద్దీన్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిచడంలో ఉపాధ్యాయులు ముందంజలో ఉండాలని, ఉర్దూ పాఠశాల లో ఎన్రోల్మెంట్ తక్కువగా ఉన్నదని, విద్యార్థుల ఎన్రోల్మెంట్‌ను పెంచాలని ఉపాధ్యాయులకు సూచించారు . విద్యార్థుల సామర్థ్యలను, స్కూల్ పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి ప్రధానోపాధ్యాయుడు అబ్దుల్ ఖాదర్‌ను అభినందించారు.

## లోకాయుక్త ఆదేశం పక్కదారి పట్టించిన అధికారులు



**విడవలూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో ఆక్రమణ తొలగింపులో అధికారులు ప్రలోబాలకు లోబడి ఇష్టారాజ్యంగా వ్యవహరించారని అధికార పార్టీ నేతలు అధికారులతో అభ్యంతరం వ్యక్తం చేశారు. పంచాయతీలో రహదారి ఆక్రమణ గురై ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని విడవలూరు గ్రామానికి చెందిన వ్యక్తి లోకాయుక్తని ఆశ్రయించారు. లోకాయుక్త ఆదేశాల మేరకు రెవిన్యూ, రోడ్డు భవనాల శాఖ సంయుక్తంగా ఆక్రముల తొలగింపు నకు మంగళవారం శ్రీకారం చుట్టారు. అయితే అడుగడుగునా ప్రజలు అభ్యంతరాలు తెలుపుతూనే ఉన్నారు. ఆక్రమణలు తొలగింపులో ఒక ప్రాంతంలో మార్కింగ్ చేసిన వరకు తొలగించారు. మరో ప్రాంతంలో మార్కింగ్ వేసిన వరకు తొలగించకుండా పక్షపాత ధోరణిని అవలంబించారని స్థానిక టిడిపి నేతలు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. ఆక్రమణ తొలగింపులో జరిగిన సర్వేలో అవకతవకలు జరిగాయని వైసిపి నాయకులు ఆరోపించారు. ఏదేమైనా విడవలూరు లో జరుగుతున్న ఆక్రమణ తొలగింపు వ్యవహారం సక్రమంగా జరగటం లేదని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.

## మామిడి తోట బహిరంగ వేలం కొరకు సమావేశం



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త :** మన పినాకిని సత్యాగ్రహ గాంధీ ఆశ్రమంలో నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గాంధీ ఆశ్రమంలో ఉన్నటువంటి మామిడి తోటను బహిరంగ వేలం వేయుటకు తదితర అంశాల గురించి చర్చించుటకు అధికారుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ముందుగా ఆశ్రమ కో కన్వీనర్ నెల్లూరు రవీంద్రారెడ్డి, ఇందుకూరుపేట తహశీల్దార్ టీవీఎన్ ఎం.కృష్ణప్రసాద్, ఇందుకూరుపేట సబ్ రిజిస్టర్ భానుమతి, హార్టికల్చర్ ఆఫీసర్ కే.రెడ్డి ప్రసన్న, మహాత్మాగాంధీ విగ్రహానికి ఖాదీ వస్త్రం, నూలుమాల సమర్పించారు. అనంతరం ఆశ్రమ స్థలదాత పొనక కనకమ్మ విగ్రహానికి అసిస్టెంట్ రిజిస్టర్ ఆదినారాయణ, ఆశ్రమ కమిటీ మెంబర్ గణేశం, దయాకర్‌రెడ్డి, జీవీ రామిరెడ్డి, గణేశం సుమంత్‌రెడ్డి, ఆశ్రమ స్థల దాత పొనక కనకమ్మ విగ్రహానికి పట్టు వస్త్రం, నూలు మాల సమర్పించారు. అనంతరం మామిడితోటను బహిరంగ వేలం వేయుటకు తదుపరి చేయాల్సిన చర్యల గురించి, కార్యక్రమాల గురించి చర్చించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ మనోజ్, మండల అధికారులు, గ్రామంలో ఉన్న అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లింకనిర్ధారణ చట్టరీత్య నేరం



**నెల్లూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త-వైద్యం :** లింగ నిర్ధారణ చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వంగల సుజాత స్కానింగ్ కేంద్రాల యజమానులను హెచ్చరించారు. మంగళవారం నగరంలోని సంతపేటలో ఉన్న డీఎంహెచ్ఓ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాదికారి సుజాత అధ్యక్షతన ఆడ పిల్లల యొక్క ప్రాముఖ్యత, గర్భస్థ పిండ లింగనిర్ధారణ నిషేధ చట్టం అమలుపై సంబంధిత కమిటీ సభ్యులకు, స్కానింగ్ కేంద్ర నిర్వాహకులకు, మెడికల్ అసోసియేసన్లకు వివిధ శాఖల అధికారులకు జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడుతూ జిల్లాలో గర్భస్థ పిండ లింగనిర్ధారణ నిషేధ చట్టం పటిష్టంగా అమలుతో కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన ఎన్ఎఫ్‌హెచ్ఎస్-5 సర్వేలో పుట్టినప్పుడు లింగ నిష్పత్తి 1000 బాలురకు 1011 బాలికలు ఉన్నట్లు నిర్ధారణ అయిందన్నారు. రాష్ట్రంలో జిల్లా నాల్గువ స్థానం అయినప్పటికి జిల్లాలోని స్కానింగ్ సెంటర్లను విస్తృతంగా తనిఖీ చేయుటకు తొమ్మిది మంది జిల్లా ఫోగ్రా అధికారులను నియమించినట్లు వారు విస్తృతంగా తనిఖీలు చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ తనిఖీలలో స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు చట్ట ఉల్లంఘనకు పాల్పడినట్లు గుర్తించిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడబోమని తెలిపారు. రిసోర్స్ పర్సన్ ఏసీఎస్ఆర్ ప్రభుత్వ వైద్య కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ టి.రాగిణి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధ చట్టం నియమ నిబంధనలు చట్టం అమలు తీరుపై పవర్ పాయింట్ ప్రజెంట్ ద్వారా వివరించారు. డెమో కే.కనకరత్నం అల్ట్రా సౌండ్, సిటి స్కాన్, ఎంఆర్ఐ స్కాన్, ఎకో, బి స్కాన్ నిర్వాహకులు ముందుస్తుగానే తప్పనిసరిగా పీసీపీ ఎన్‌డీటీ యాక్ట్ కింద రిజిస్టర్ చేసుకోవాలని, మెషిన్ల వివరాలు, వాటిని ఉపయోగించే వైద్యులు వివరాలు, డిస్ట్రిక్ట్ అప్రోప్రియేట్ అథారిటి జారీ చేసిన పీసీపీఎన్‌డీటీ చట్టం రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ తో తప్పనిసరిగా సరిపోవలెనని సూచించారు. పరీక్షలు నిర్వహించిన ప్రతి గర్భిణీ స్త్రీ వివరాలను సంబందిత ఆన్‌లైన్ పోర్టల్‌లో ఫాం- ఎఫ్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని, ఇతర స్పెషాలిటీ వైద్యులు సంబంధిత ఆన్‌లైన్ పోర్టర్‌లో నిల్ రిపోర్ట్ తప్పనిసరిగా నమోదు చేయాలని, ఆ చట్టం ద్వారా గర్బిణీ స్త్రీ వివరాలను నమోదు చేయాలని, ఆ చట్టం ద్వారా గర్బిణీ స్త్రీ వివరాల నమోదు చేసిన రిజిస్టర్ మరియు ఫాం- ఎఫ్‌లుఅధికారులు తనిఖీ కొరకు రెండు ఏళ్లలు భద్రపరచాలన్నారు. ఈ జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో డీఎల్ఏటీఓ డాక్టర్ షేక్ ఖాదర్ వలి, డీఐఓ డాక్టర్ ఏ.ఉమామహేశ్వరి, కమిటీ సభ్యులు ప్రొఫెసర్ డాక్టర్ సర్దార్ సుల్తానా, గైనకాలజిస్టు డాక్టర్ సీహెచ్ కిరణ్, డివిజనల్ ఫోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పీఎల్ దయాకర్, డీఎస్‌పీ కేసీహెచ్ రామారావు, డిప్యూటీ డీఎంహెచ్ఓలు డాక్టర్ బ్రిజిత, రజని, డీఎస్‌సీడబ్ల్యూఈఓ కే.శోభారాణి, ఏఎస్‌డబ్ల్యూఓ కే.హజరత్తయ్య, ఎన్‌జీఓలు జి.కవితరెడ్డి, ఐ.శ్రీనివాసరావు, ప్రైవేటు,ప్రభుత్వ స్కానింగ్ కేంద్ర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయవ్యాధిపై విద్యార్ధులకు అవగాహన



**ఉదయగిరి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** క్షయ వ్యాధి వారోత్సవాల్లో భాగంగా బిజ్జంపల్లి, జి.చెరువుపల్లి ప్రాధమికోన్నత పాఠశాలలోని బాలికలకు క్షయ వ్యాధి నివారణ గురించి ఆరోగ్య సిబ్బంది మంగళవారం అవగాహన కల్పించారు. గండిపాలెం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆరోగ్య వైద్యాధికారి కలసపాటి వెంకట సుబ్బయ్య, భోగ్యం వెంకటేశ్వర్లు క్షయ ట్రీట్మెంట్ ఆర్గనైజర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ వ్యాధి మైక్రో బ్యాక్టీరియా ట్యూబర్కులై అనే సూక్ష్మ క్రిమి ద్వారా వ్యాపిస్తుందని తెలిపారు. వ్యాధిగ్రస్తులకు పోషకాహారం నిమిత్తం నెలకు రూ.500లు పారితోషికం ఇవ్వడం జరుగుతుందన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులు సంపూర్ణ పోషకాహారాన్ని తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్‌కే నాయక్ భాషా, చిరంజీవులు, ఉపాధ్యాయులు రోషన్ తాజ్, అక్బర్ భాషా, ఎస్‌కే నైమా, వి.రమణమ్మ, రత్నమ్మ, జయశ్రీ, ఆరోగ్య సిబ్బంది అనురాధ, గిరిజ, దేవి, ఆశా కార్యకర్తలు లక్ష్మీదేవి, నాగలక్ష్మీ, హజరతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో మాగమాస మంగళవారం పర్వదినం సందర్భంగా ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను ప్రాత:కాలమునే స్వామివారికి నిర్వహి ంచారు. అనంతరం నాగవల్లి పత్రాల తో ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని పల్లకి సేవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకుమార్ స్వామి, ఫణీంధ్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## మండల స్థాయి జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం



**ఉదయగిరి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి మండల విద్యాశాఖా ధికారి-2 తోట శ్రీనివాసులు మంగళవారం ప్రభు త్వ ఉన్నత పాఠశాల ఉదయగిరి నందు అంగన్ వాడీ కార్యకర్తలకు మొదటి విడతగా మూ డు రోజుల పాటు జరగనున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశం మూడు నుండి ఆరు సంవత్సరాల విద్యార్థినీ, విద్యార్థులకు పౌష్టికాహారం అందించుట, తల్లిదండ్రులకు ఆరోగ్య సంబంధమైన సలహాలు ఇచ్చుట, విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన అక్షరాస్యతను నేర్పించుట, విద్యార్థుల శారీరక మానసిక ఆరోగ్యాలను పెంపొందింపజేయుట మొదలగు ఉద్దేశాలతో ఈ శిక్షణా క్యాక్రమం నిర్వహించడం జరుగుతుందని మండలంలోని ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త ఈ మొదటి విడత మూడు రోజుల శిక్షణ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరు కావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్‌గా జి.సుబ్బారెడ్డి, సారధి, ఫణి రాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారత్ పెట్రోలియం వారికి భూములు ఇవ్వరాదు

**ఉలవపాడు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలంలోని కరేడు బస్టాండ్ దగ్గర గ్రామస్తులు సమావేశమై భారత్ పెట్రోలియం వారికి ఎట్టి పరిస్థితుల్లో భూములు ఇవ్వరాదని తీర్మానించుకున్నారు. ఒక ఫ్యాక్టరీ ఏర్పాటు చేసుకునేందుకు ఆరు వేల ఎకరాల అవసరమా అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ నాయకులు మిరియం శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ చూపు ఉలవపాడు మండలంలోని సముద్ర తీర గ్రామాలపై పడిందని వేల ఎకరాలను భారత్ పెట్రోలియం వారికి కట్టబెట్టేందుకు ప్రయత్నించడం అన్యాయమని అన్నారు. ప్రధానమంత్రికి వత్తాసుగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆగ మేఘాల మీద భూములు సర్వే చేయిస్తూ ప్రజల పొట్ట కొట్టాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. త్వరలో మండలంలోని ప్రజలందరి సహకారంతో భారీ ఎత్తున ప్రజా ఉద్యమం చేపట్టబోతున్నామని శ్రీనివాసులు అన్నారు. ప్రాణాలైనా అర్పిస్తాం కాని భూములు మాత్రం ఎట్టి పరిస్థితుల్లో వదలుకునే ప్రసక్తే లేదని శ్రీనివాసులు అన్నారు. ప్రభుత్వం వారిచ్చే ఉద్యోగాలు మాకొద్దు నష్టపరిహారాలు మాకు వద్దు అని సస్యశ్యామలమైన మా గ్రామాన్ని మా భూములు జోలికి రావద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అవసరమైతే అమరావతిలో 30 వేల ఎకరాలు గతంలో ప్రభుత్వం తీసుకుని ఉన్నందున అక్కడ భారత్ పెట్రోలియం వారికి నిర్మించుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. అక్కడ ఒక సామాజిక వర్గాల వారికి ఆరోగ్య సమస్యలు వస్తాయని అక్కడ నిర్మించకుండా ఉలవపాడు మండలంలో నిర్మించడం ఏమిటంటే ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు తాతాజీ రెడ్డి, ఆల్చూరి కృష్ణారెడ్డి, షేక్ మాబు, మాజీ సర్పంచ్ సుబ్బారావు, గొల్లపోతు బ్రహ్మయ్య, దారా శ్రీనివాసులు, సినీగే శ్రీనివాసులు, చుండూరు శ్రీనివాస చారి, గంజి కోటయ్య, పోటు కోటయ్య, కొల్లి పెద్ద కోటయ్య, బత్తల వీర రాఘవరెడ్డి, మావులూరి బాబు, పిగిలి భాస్కర్, కంజుల కోటిరెడ్డి, మద్దెల శ్రీనివాసులు, సుదర్శన్, బాలకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వింజమూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** ఉదయగిరి నియోజకవర్గంలోని 8 మండలాలకు సంబంధించిన 16 మంది లబ్దిదారులకు సుమారు 17 లక్షల 17 వేల 764 రూపాయల సీఎం సహాయనిధి చెక్కులను ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా అందజేశారు. మంగళవారం వింజమూరులోని తెలుగుదేశం ప్రధాన పార్టీ కార్యాలయం నందు బాధితులకు, ఆయా మండలాలకు చెందిన నాయకులతో కలిసి సీఎం సహాయనిధి చెక్కులను బాదితులకు అందజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ ద్వారా వర్తించని జబ్బులకు సంబంధించిన వైద్య ఖర్చులను సీఎం సహాయనిధి ద్వారా అందించడం జరుగుతుందన్నారు. బాధితులు ఎవరైనా నేరుగా కార్యాలయానికి వచ్చి సీఎం రిలీఫ్ ఫండ్ కోసం అప్లికేషన్ చేసుకోవచ్చని తెలిపారు. బాధితులు మాట్లాడుతూ వైద్యం కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేసి ప్రాణం కాపాడుకున్న, ఆర్థికంగా చితికిపోకుండా ప్రభుత్వం భరోసా కల్పిస్తుందని, ఇది మాకు ఎంతో బాసటగా నిలుస్తుందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 8మండలాల మండల కన్వీనర్లు, ముఖ్య నాయకులు, కూటమి నాయకులు ఉన్నారు.

## అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణ



**వింజమూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** జ్ఞానజ్యోతి 120 రోజు ఫోగ్రాంలో భాగంగా వింజమూరు మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలకు వింజమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ది అధికారి కే.శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సాల్ట్ ఫోగ్రాం ద్వారా అంగన్‌వాడీ నందు ఉన్నటువంటి విద్యార్థులకు శారీరక, మానసిక మేధాసంపత్తి కలిగించేటువంటి చర్యలు తీసుకుంటుందని అన్నారు. చిన్నారులకు మానసిక వికాసంతో పాటు శారీరకమైన దృఢత్వాన్ని కలిగించే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. అదే విధంగా చిన్నారులకు క్రమం తప్పకుండా ఇవ్వాల్సిన పౌష్టికాహారం తదితర సేవలను అందించాల్సిందిగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం నందు సీడీపీఓ సీహెచ్ పద్మావతి, మండల విద్యాశాఖాధికారి మధుసూదన్ రెడ్డి, ఆర్పీలు వెంగళరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొండారెడ్డి, సూపర్‌వైజర్లు షకీలా, సుజాత, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీబీఎస్ సింద్రోమ్‌పై అవగాహన



**వింజమూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :**గులియన్ బ్యారో సింద్రోర్(జీబీఎస్) వ్యాధి పట్ల వింజమూరులోని ప్రముఖ చిన్న పిల్లల మాశలామని హాస్పిటల్‌లో రోగులకు విశ్రాంతి డీఎంహెచ్ఓ మాసిలమని ఆధ్వర్యంలో నెల్లూరులోని ప్రముఖ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అపోలో వైద్యులు రఫీ రోగులకు జీబీఎస్ సింద్రో ంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా ఈ వ్యాధి రావడానికి బ్యాక్టీరియా వైరస్ ఇన్ఫెక్షన్లే కారణమన్నారు. గతంలో వీటి భారినపడి ఇన్ఫెక్షన్ గురైన వారికి పోస్ట్ బ్యాక్టీరియా వైరల్ వ్యాధిగా సోకుతున్నట్లు ఇటీవల రోగ నిర్ధారణ రిపోర్టులు సూచిస్తున్నాయన్నారు. మన శరీరంలోని రక్షణ వ్యవస్థ శత్రు కణాలుగా భ్రమపడి సొంత వ్యాధి నిరోధక శక్తిని కలిగించే కణాలపై దాడి చేయడం వలనే ఈ వ్యాధి సోకుతుందన్నారు. అందువలన దీనిని ఆటో ఇమ్యూన్ సిస్టం వ్యాధి అని కూడా అంటారు. ఇమ్యూనిటీ సిస్టం వ్యవస్థ దెబ్బ తినడం వలన నాడీ వ్యవస్థపై ఈ సింద్రోమ్ దాడి చేయడానికి ప్రేరేపిస్తుందన్నారు. ఫలితంగా పక్షవాతం కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సింద్రోమ్ సోకినప్పుడు ప్రధానంగా కండరాలు బలహీనంగా మారతాయన్నారు. కాళ్ల నుంచి మెదడు వైపుకు జలధరించినట్టు అనిపించడం తిమ్మిర్లు చచ్చుబడిపోవడం నడవలేకపోవడం జరుగుతుందన్నారు. కొన్ని సార్లు ఊపిరితిత్తులకు సంబంధించిన ఇన్ఫెక్షన్ కూడా వస్తుందన్నారు. కనుక వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సొంత వైద్యం మాని దగ్గరలోని ప్రభుత్వ వైద్యశాలలో కానీ ప్రైవేటు వైద్యశాలలో కాని డాక్టర్ సూచనలు, సలహాలు పాటించాలని సూచించారు. వ్యాధి నిర్ధారణ తర్వాతనే చికిత్స ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ పీఆర్ఓ హెప్సిబా, సిబ్బంది ప్రేమలీల, మల్లిఖార్జున, కీర్తన, విజయ్, దీన సుజిత్, శాంతి, తిరుమలేశు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేటినుండి కార్పోరేషన్‌రుణాలకోసం ఇంటర్యూలు

**కొండాపురం(కలిగిరి)ఫిబ్రవరి18, ప్రభాతవార్త;** కొండాపురం మండలానికి సంభందించి వివిద కార్పోరేషన్లకు సంభందించి 19ం తేదీన ఉదయం11గంటలనుండి ఇంటర్యూలు నిర్వహించడం జరుగుతుందని యంపిడిఓ యస్. ఆదినారాయణ ఒ,ప్రకటనలో తెలిపారు. బుదవారం జరిగే ఇంటర్యూలకు కొండాపురం మండలంలోని అన్నిపంచాయితీలకు సంభందించి బ్రాహ్మణ, వైశ్య, కమ్మ, రెడ్డి,కాపు, బిసిలకు సంభందించి ఇంటర్యూలు నిర్వహించడం జరుగుతుందన్నారు. వచ్చే అబ్యర్దులు వారివెంట ఆదార్, రేషన్‌కార్డు,సర్టిపికేటు,కుల దృవీకణ పత్రములతో యంపిడిఓ కార్యాలయముకు ఉదయం 10గంటలకు హాజరుకావాలన్నారు.

## తహశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన ఆర్డీఓ

**ఉదయగిరి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి తహశీల్దార్ కార్యాలయాన్ని మంగళవారం ఆత్మకూరు ఆర్డీఓ పావని సందర్శించారు. ఆమె ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి తహశీల్దార్ సుభద్రకు సూచనలు, సలహాలు అందించారు. పెండింగ్లో ఉన్న భూ సమస్యలను రెవెన్యూ సదస్సులలో వచ్చిన అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞానజ్యోతి మండలస్థాయి శిక్షణ కార్యక్రమం



**కావలిరూరల్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త** కావలి జిల్లా పరిషత్ బాలికల పాఠశాలనందు మంగళవారం జ్ఞానజ్యోతి మండలస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య ముఖ్య అతిధిగా పాల్గొని అంగన్‌వాడి కార్యకర్తలకు చిన్నపిల్లల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తదితర విషయాల గురించి పలు సూచనలు, సలహాలు తెలియచేయడం జరిగింది. సిడిపిఒ, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధిహామీపనుల సామాజిక తనిఖీలు



**కావలిరూరల్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త** కావలిరూరల్ మండలంలోని 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన మహాత్మా గాంధి జాతీయగ్రామీణ ఉపాధిహామీ పథకం పనులకు సంబంధించిన సామాజిక తనిఖీలు మంగళవారం కావలి ఎంపిడిఓ కార్యాలయ ఆవరణంనందు నిర్వహించడం జరిగింది. మండలంలోని 17 పంచాయితీలలో ఆశాఖ ప్రాజెక్టు డైరక్టర్ గంగాభవాని ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో పలు రికార్డులను పరిశీలించగా భారీస్థాయిలో అవినీతి బహిర్గతమైంది. అనంతరం బహిరంగ విచారణ నిర్వహించగా రుద్రకోట, పెద్దపట్టపుపాలెం, ఆముదాలదిన్నె, ఆర్‌సిపాలెం, సర్వాయపాలెం, పంచాయితీలలో అవినీతి చోటు చేసుకోవడం జరిగింది. సంబంధిత అధికారులను మందలించడం జరిగింది. జిల్లా విజిలెన్స్ అధికారిణి విజయలక్ష్మి, డ్వామా అంబుడ్స్‌మెన్ వెంకటరెడ్డి, ఎంపిడిఓ శ్రీదేవి, స్టేట్ రిసోర్స్‌పర్సన్ నీలకంఠ, ఎపిడి మృదుల, ఎపిఓ పెంచలమ్మ, ఎన్‌ఆర్ఇజిఎస్ సిబ్బంది, సామాజిక తనిఖీ సిబ్బంది, పాల్గొన్నారు.

## వేగవంతంగా గిరిజనులకు ఆధార్ నమోదు



**విడవలూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మండలం వావిళ్ళ గిరిజన కాలనీ వాసులకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ నమోదు కార్యక్రమం జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ఎంపీడీవో నగేష్ కుమారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని పంచాయతీ కార్యదర్శి నిమ్మల కృష్ణయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా 24 మంది గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు నూతన ఆధార్ కార్డు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఆధార్ సెంటర్ బుధవారం కూడా ప్రజలకు అందుబాటులో ఉండి నమోదు చేస్తామన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆధార్ నమోదు చేసుకోవాలి తద్వారా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలు వర్తిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షకురాలు సుమలత, వెల్ఫేర్ అసిస్టెంట్ సునీల్, డిజిటల్ అసిస్టెంట్ ప్రసాద్, వెటర్నరీ అసిస్టెంట్ శ్రీనివాసులు, ఇంజనీర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, అగ్రికల్చర్ అసిస్టెంట్ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## 20,21తేదీల్లో సబ్సిడీ రుణాల దరఖాస్తులు పరిశీలన



**అనుమసముద్రంపేట, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం సం ఘం కాపు, కమ్మ, రెడ్డి, వైశ్య, ఇబిసి కార్పోరే షన్స్ ద్వారా సబ్సిడి రుణాలకొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తులను ఈనెల 20,21వ తేదీల్లో బ్యాంకు మేనేజర్ల సమక్షంలో పరిశీలిస్తారని ఏఎస్‌పేట మండల అభివృద్ధి అధికారి ప్రసన్నకుమారి తెలిపారు. 20న కొండమీద కొండూరు, కుప్పురుపాడు, పొనుగోడు, దూబగుంట, రాజవోలు, సిబివరం, గుడిపాడు, పెద్దబ్బీపురం , సిబివరం, అనుమసముద్రం, ఏఎస్‌పేట చిరమన గ్రామ పంచాయతీలు, 21న కావలియడవల్లి, గుంపర్లపాడు, జమ్మవరం , అక్బరాబాద్, హసనాపురం, శ్రీకొలను గ్రామ పంచాయతీలకు సంబంధించిన సబ్సిడీ రుణాలకు దరఖాస్తు చేసుకున్నవారు ఎంపిడిఓ కార్యాలయంలో ఉదయం 10.30గంటలకు బ్యాంక్ మేనేజర్ల సమక్షంలో జరుగు పరిశీలనకు హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

## పార్టీ బలోపేతానికి కృషి



**అనంతసాగరం, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** వైఎస్ఆర్‌సిపి బలోపేతానికి ఐకమత్యంగా కృషి చేయాలని అనంతసాగరం మండల వైసిపి మండల కన్వీనర్ బిజవేముల పిచ్చిరెడ్డి పేర్కొన్నారు. మండల కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మంగళవారం మండలంలో పర్యటించారు. ఈసందర్భంగా సోమశిల, కమ్మవారిపల్లి, కంభంపాడు గ్రామాల్లోని వైసిపి నాయకులు, కార్యకర్తలను కలిశారు. గ్రామాల్లోని నాయకుల ఇంటికి వెళ్ళి పరిచయం చేసుకొని తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానన్నారు. ఈనెల 21వ తేదీ మాజీమంత్రి కీర్తిశేషులు మేకపాటి గౌతంరెడ్డి వర్ధంతి కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో నెల్లూరులో జరుగుతుందని ఆయన తెలిపారు. వర్ధంతి కార్యక్రమానికి గ్రామంలోని నాయకులు , కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ఇంగ్లీష్ భాషపై కూడా పట్టు సాధించాలి



**కోవూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల రామ నాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల సమావేశ మందిరంలో మంగళవారం సమగ్ర శిక్ష అధికారుల ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో భాషోత్సవాలు నిర్వహించాలని ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు మంగళవారం ఇంగ్లీష్ భాషపై విద్యార్థినులకు అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీరాణి మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచి ప్రతి విద్యార్థి ఇంగ్లీష్ భాషపై పట్టు సాధించాలన్నారు. ఈ భాషకు సంబంధించి నూతన ప్రయోగాలపై కూడా విద్యార్థులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా ఈ సమావేశంలో ఇంగ్లీష్ ఉపాధ్యాయులు గీతామాధురి, దేవికరాణి, రజిత, రంగబాబులు పలు సూచనలు చేశారు. విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో తమకున్న పట్టును ఈ సమావేశంలో నిరూపించుకున్నారు.

## ఆటపాటలతో కూడిన విద్యను అందించాలి



**కోవూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** పూర్వ ప్రాథమిక పాఠశాలలో విద్యాబుద్ధులు నేర్చుకుంటున్న చిన్నారులకు ఆట పాటలతో కూడిన విద్యనుఅందిస్తేనే వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగు లోకి వచ్చే అవకాశం ఉందని ఎంఈవో రహీమ్ అన్నారు. కోవూరులోని జెబీఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమావేశ మందిరంలో మంగళవారం జ్ఞానజ్యోతి కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలకు ప్రీ స్కూల్ యాక్టివేట్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా కేంద్రానికి చిన్నారులు రావాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు కేంద్రంలో చిన్నారులను ఆకర్షించే విధంగా బొమ్మలు ఇతరత్రా ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు చెప్పే బోధనను వినూత్న రీతిలో ఆటలతో చెబితే వారి మనస్సుకు ఆకట్టుకుంటాయన్నారు. ఆ దిశగా అంగన్‌వాడీ కార్యకర్తలు చొరవ చూపాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వయస్సులోనే చిన్నారులపై ప్రత్యేక దృష్టి సారిస్తే వారిలో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఇంకా ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు శ్రీహరి, సూపర్‌వైజర్లు రాధిక, ప్రసూనలక్ష్మి, రిసోర్స్ పర్సన్‌లు మహేంద్ర, శ్రీనివాసులు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా దృశ్య శ్రవణ ద్వారా అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

## చెన్నాయపాలెంలో అక్రమమద్యం విక్రయాలపై దాడులు
## 12 మద్యంబాటిళ్లు సీజ్



**కావలి, ఫిబ్రవరి18 ప్రభాతవార్త** కావలిరూరల్ మండలం చెన్నాయపాలెం గ్రామంలో చట్టవిరు ద్ధంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్నవారిపై కావలి ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు మంగళవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. గ్రామంలో మర్రి గోవిందరావు వద్ద ఉన్న 12 మద్యం బాటిళ్లను సీజ్ చేశారు. అతనిని అదుపులోకి తీసుకున్నారు. దాడుల్లో ఈ శాఖ కావలి సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ఎస్.శ్రీనివాసులు, ఎస్ఐ ఎం.దేవిక, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అన్ని వర్గాలకు విద్య చేరువైతేనే దేశాభివృద్ధి సాధ్యం

- 117 జి. ఓ ను రద్దు చేయాలి
- స్కూళ్లలో ఉన్న ఉపాధ్యాయుల ఖాళీలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలి
- ఉర్దూ మీడియం స్కూళ్లకు ఉర్దూ టీచర్లను కేటాయించి బలోపేతం చేయాలి
- ఆవాజ్ జిల్లా కమిటి ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల అభిప్రాయాలు




**నెల్లూరు సిటీ, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** అన్ని వర్గాల ప్రజలకు విద్య అందితేనే దేశ అభివృద్ధి సాధ్యమని ఆవాజ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. మంగళవారం నగరంలోని మినీ బైపాస్ వద్ద గల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఆవాజ్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ రఫీ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆవాజ్ జిల్లా కార్యదర్శి షేక్ రషీద్ మాట్లాడుతూ 117 జీవోను గత ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ఈ జీవో వలన దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా వ్యవస్థను చిన్నభిన్నం చేసిందన్నారు. తద్వారా జిల్లాలో కొన్ని స్కూళ్ల మూతపడ్డాయని చాలామంది విద్యకు దూరమయ్యారన్నారు. స్కూళ్లలో విద్యార్థులకు తగిన స్థాయిలో ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులకు మెరుగైన చదువు అందడం లేదన్నారు. సిఐటియు జిల్లా నాయకులు సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన ప్రతి సారి విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్నాయని తద్వారా పేద బడుగు, బలహీన, వర్గాల పిల్లలు చదువుకు దూరం అవుతున్నారన్నారు. పేదలను చదువుకు దూరం చేసే చర్యలను ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శివకుమారి, మస్తాన్ బి మాట్లాడుతూ మోడల్ స్కూల్ల పేరుతో మూడు, నాలుగు కిలోమీటర్ల దూరంలో స్కూలు పెడితే విద్యార్థినులు చదువుకు దూరం అయ్యే అవకాశం ఉందన్నారు. అందువలన ప్రస్తుతం స్థానికంగా ఉన్న స్కూళ్ల ద్వారా మెరుగైన విద్యకు కూటమి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బిపి నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వాలు ఎన్ని మారిన ఉపాధ్యాయుల భర్తీ విషయంలో చిన్నచూపు చూస్తున్నారని అందువలన వీలైనంత త్వరగా డీఎస్సీ ఇచ్చి ఉపాధ్యాయులను భర్తీ చేయాలని అప్పుడే విద్యార్థులకు మెరుగైన విద్య అందించే అవకాశాలు ఉందన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జీవన్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మార్పులు కేంద్రం ఏ విధంగా అయితే చెబుతుందో ఆ విధానాలే రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్నాయని ఈ విధానాలు విద్యార్థులకు శాపంగా మారుతున్నాయన్నారు. జమాతే ఇస్లామీ హింద్ జిల్లా నాయకులు నవీద్ మాట్లాడుతూ ఉర్దూ భాష దేశంలోనే ప్రాచీన భాష అని తగినంత ప్రాధాన్యత ఇవ్వడం లేదన్నారు. ఉర్దూ మీడియం ఉన్న స్కూల్లో ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించాలన్నారు. ఉర్దూ భాషను బలోపేతం చేయాలన్నారు. రిటైర్డ్ ఉపాధ్యాయులు నబీవుల్లా మాట్లాడుతూ అందరూ కలిసి కట్టుగా 117 జీవోను ఖచ్చితంగా రద్దు చేయాల్సిందేనని అన్నారు. రిటైర్డ్ ఎంప్లాయి మునీర్ మాట్లాడుతూ మొట్టమొదటి కేంద్ర విద్యా శాఖ మంత్రి ఏర్పాటు చేసిన విద్యా వ్యవస్థ బలమైనదని తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆ బలమైన విద్యా వ్యవస్థను నాశనం చేసేదానికి ఈ కొత్త రకం జీవోలన్నీ తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ జిల్లా కమిటీ సభ్యులు షేక్ రియాజ్, షేక్ చాన్ బాషా, షేక్ జానీ బాషా, షేక్ మునీర్ భాష, సయ్యద్ రవూఫ్, షేక్ నాయబ్, నగర నాయకులు సమీవుల్లా, షేక్ సలాం, ఇతర ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదానికి ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చింది





**కోవూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** భారతదేశంలో కరోనా తర్వాత ఆయుర్వేదానికి గుర్తింపు వచ్చిందని కోవూరు నియోజకవర్గ జనసేన నాయకుడు సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. కోవూరులోని కొత్తూరు రోడ్డులో ఉన్న పాత ఆయుర్వేద వైద్యశాలను మంగళవారం ఆయన ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్‌తో కలిసి నిశిత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మన పూర్వీకులు ఆయుర్వేదం పట్ల ప్రత్యేక దృష్టి సారించేవారన్నారు. అయితే మన దేశంలో కరోనా వచ్చిన తర్వాత ఈ ఆయుర్వేదంపై ప్రజల దృష్టి పడిందన్నారు. అటువంటి ఆయుర్వేదానికి సంబంధించిన వైద్యశాల ప్రస్తుతం శిథిలావస్థలో కూరుకుపోయిందన్నారు. 1952లో ఏర్పాటైన ఈ వైద్యశాల దాదాపు 50 సంవత్సరాల వరకు ఈ వైద్యశాల కోవూరు ప్రజలకు సేవలు అందించిందన్నారు. ప్రస్తుతం ఈ ఆయుర్వేద ఆసుపత్రి కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఒక గదిలో ఉందని, ఆ గది చాలక వైద్యులు, సిబ్బంది అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటీవల కాలంలో ఈ ఆసుపత్రికి సంబంధించి ఆర్టీఐ యాక్ట్ ద్వారా జాతీయ మానవ హక్కుల కమిషన్‌కు కూడా స్థానికులు ఫిర్యాదు చేశారు. గత ప్రభుత్వం ఈ ఆయుర్వేద వైద్యశాల పున: నిర్మాణంపై దృష్టి సారించలేదన్నారు. ఇప్పటికే అనేక పర్యాయాలు 1.20 కోట్ల వ్యయంతో 20 పడకల నూతన ఆయుర్వేద ఆస్పత్రికి ప్రతిపాదనలు పంపినా అవి బుట్టదాఖలే తప్ప గత ప్రభుత్వం స్పందించిన దాఖలాలు లేవన్నారు. ఈ నేపథ్యంలో కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి దృష్టికి ఈ ఆయుర్వేద ఆస్పత్రి పరిస్థితిని తీసుకువెళ్లి ఈ కూటమి ప్రభుత్వం దీనికి పూర్వ వైభవం వచ్చేలా ఎమ్మెల్యే చొరవతో ముందు సాగుతామన్నారు. రానున్న రోజుల్లో ఈ ఆస్పత్రికి తప్పక పూర్వ వైభవం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

**- స్థానికులు సహకరించాలి** ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ ఆయుర్వేద వైద్యశాల పరిసరాలను స్థానికులు చెత్తాచెదారాలు వేసే డంపింగ్ యార్డ్‌గా మారుస్తున్నారని, దీనికి స్వస్తి పలకాలని కోవూరు ఆయుర్వేద వైద్యులు డాక్టర్ గంగాధర్ తెలిపారు. గతంలో 50 ఏళ్లుగా కోవూరు ప్రజానీకానికి ఈ ఆసుపత్రి ఎన్నో వైద్యసేవలు అందించిందన్నారు. అటువంటి పరిస్థితిని ఈ ప్రాంత స్థానికులు డస్ట్‌బిన్‌లుగా మార్చడం ఎంతవరకు సబబన్నారు. త్వరలో ఈ ప్రాంతంలో మొక్కల పెంపకం ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి మున్వర్‌బాషా, మండల పార్టీ అధ్యక్షుడు అల్తాఫ్ , బాబి, రఘు, పవన్, మహేష్, మురళి, తదితరులు ఉన్నారు.

## వివోఎలకు ముగిసిన లోకోస్ శిక్షణ తరగతులు



**ముత్తుకూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** మండలంలోని ఐకెపి కార్యాలయంలో మూడు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ మధుసూధన్ రావు మాట్లాడుతూ మండలంలోని 39 మంది విఓఎలు పాల్గొన్నా౦న్నారు. నేషనల్ రూరల్ లైవ్లీ హుడ్ మిషన్ కింద దేశంలోని 29 రాష్ట్రాల పొదుపు సంఘాల సభ్యులను ఒకే యాప్ కిందకు తీసుకొని వచ్చేందుకు ఈ శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. సంఘం ప్రారంభమైనప్పటి నుంచి ఆ సభ్యురాలు, ఆ సంఘం ఆర్థిక పరమైన కార్యకలాపాలను నమోదు చేయడం జరుగుతుందన్నారు. వివోఏలు గ్రామస్థాయిలో పొదుపు సభ్యులకు తెలియజేసి పూర్తి సమాచారాన్ని ప్రతి సంఘంకి తెలియజేసి అందులోని సభ్యులకు కూడా తెలియజేసి ఆయా వివరాలను పొదుపు ఎంత, బ్యాంకుల ద్వారా రుణాలు తీసుకున్నారని పూర్తి సమాచారాన్ని ఈ యాప్‌లో అప్లోడ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణకు టిఓటి గా ఖాజా మస్తాన్ వ్యవహరించారు. ఏపిఎం నిర్మలమ్మ, ఎఫ్బఇఓ సిసి పెంచలబాబు, సిసిలు శేషు, రవీంద్ర, మస్తానమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ



**మనుబోలు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** మ నుబోలులోని స్థానిక జిల్లా ప్రభుత్వ పాఠ శాలలో జ్ఞాన జ్యోతి-120 రోజులు కార్యక్ర మాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డేవిడ్ ఎంఈఓ ఏవి రమేష్ కుమార్ చేతులు మీదుగా ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మూడు రోజులు పాటు అంగన్‌వాడీ టీచర్స్‌కు శిక్షణ ఇస్తారని తెలియజేశారు. ఇం దులో భాగంగా మొదటి రోజున మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు నాణ్యమైన పూర్వ ప్రాథమిక విద్య అందించడం అను కార్యక్రమాన్ని అనుభవజ్ఞులైన ప్రభుత్వ అద్యాపకులచే అంగన్‌వాడీలకు శిక్షణ ఇ ప్పించడం జరిగిందని ఈకార్యక్రమంలో ప్రభుత్వ అద్యాపకులు సిహెచ్ రామకృష్ణ, జి హరినాద్‌రెడ్డి, జి రోశయ్య, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు సిహెచ్ రమణమ్మ, బి.పద్మజ, వి.నరేష్‌అంగన్‌వాడీటీచర్స్ పాల్గొన్నారు.

## భూముల కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం పెంచి ఇవ్వాలి



**నెల్లూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త - కలెక్టరేట్** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘం కౌలు రైతు సంఘం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌ని కలిసి జిల్లాలో భారత మాల సాగర్ మాల జాతీయ రహదారుల నిర్మాణంలో భూములు పోతున్న రైతులకు నష్టపరిహారం పెంచాలని వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మంగళ పుల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో ఏడు మండలాల్లో 108 కిలోమీటర్లు సాగరమాల 30 కిలోమీటర్లు జాతీయ రహదారుల నిర్మిస్తున్నారని 35 గ్రామాల్లో 900 ఎకరాలు భూ సేకరణ జరుగుతుందని భూసేకరణ లో భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం నవమాత్రంగా చెల్లిస్తున్నారని నిబంధనలకు ప్రకారంగా ఎక్కడా చెల్లించడం లేదని నిబంధనల ప్రకారం ఎక్కడ నష్టపరిహారం చెల్లించడం లేదని అన్నారు. కలెక్టర్‌ని ఆనాటి ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పులిగండ్ల శ్రీరాములు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జొన్నలగడ్డ వెంకమ్మ రాజు తీపి గూడూరు మండలం కార్యదర్శి ఈపూర్ లక్ష్మయ్య, సిఐటియు నాయకులు మారు బోయిన రాజా, భూ నిర్వాసిత రైతులు పోతుగుంట కృష్ణయ్య, ఆదిశేషయ్య, వంశీకృష్ణ, లక్ష్మి, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## విశిష్ట వినియోగ అవశ్యకత పై రైతులకు అవగాహన



**కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం కోవూరు ఏడీఏ డి.సుజాత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రైతులకు రైతు విశిష్ట సంఖ్య యొక్క ఉపయోగాన్ని దాని యొక్క ఆవశ్యకతను తెలియపరచడం జరిగింది. అలాగే రానున్న రోజుల్లో ఈ విశిష్ట సంఖ్య ఆధారంగానే వ్యవసాయ శాఖలో సేవలు ఆధారపడి ఉంటాయని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్క సాగు చేసిన రైతు పంట నమోదు ఈ కేవైసీ పూర్తి చేసుకున్న తర్వాతనే ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్మకాలకు వీలవుతుందని రైతులందరూ బయోమెట్రిక్ పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి సిహెచ్. శ్రీలక్ష్మి, ఏఈఓ పి. వెంకటరావు, విఏఏజి కవిత రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీసీ కార్పొరేషన్ లోన్స్ దరఖాస్తులు పరిశీలన ఎంపీడీవో



**కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ కార్పొరేషన్ సబ్సిడీ లోన్స్ కొరకు ఆన్లైన్‌లో చేసుకున్న దరఖాస్తులను బుధవారం పరిశీలన చేయడం జరుగుతుందని ఎంపీడీవో సుబ్బారావు ప్రకటనలో తెలిపారు. సబ్సిడీ లోన్స్ కొరకు నమోదు చేసుకున్న దరఖాస్తుదారులు సంబంధిత సర్టిఫికెట్లతో స్థానిక ఎంపీడీవో కార్యాలయంకు హాజరు కావాలని కోరారు.

## కార్డుదారులను చులకనగా చూడరాదు



**కోవూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన డీలర్లు ఎండీయూ డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ నిర్మలానంద బాబా మాట్లాడుతూ కొంతమంది ఎండీయూ వాహన డ్రైవర్లు కార్డుదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వారి పట్ల చులకనభావం చూపడం మంచి పద్ధతి కాదన్నారు. ప్రధానంగా ప్రభుత్వం నిర్దేశించిన వేళలు పాటిస్తూ సకాలంలో కార్డుదారులకు సరుకులు పంపిణీ చేయాలన్నారు. ఏ వాహన డ్రైవర్‌పై గానీ నిర్దష్టమైన ఫిర్యాదు వస్తే దానిని పరిశీలించి ఆ డ్రైవర్‌పై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్డుదారులను తిప్పుకోవద్దని, నిర్దేశించిన వేళల్లో వారికి సరుకులు పంపిణీ చేసేలా ఎండీయూ వాహన డ్రైవర్లు సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. కార్డుదారుల పట్ల అలసత్వం నిర్లక్ష్యం చూపేవారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా సీఎస్‌డీటీ బాలకోటమ్మ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ రవి, సీనియర్ అసిస్టెంట్ కిరణ్, రేషన్ డీలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి, డీలర్లు ఉన్నారు.

## రైతులు ఈక్రాప్ట్‌లో ఈకే వైసి నమోదు చేసుకోవాలి



**మనుబోలు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** మనుబోలు మండలంలోని జట్ల కొండూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె వరి పొలాలను పరిశీలించారు. ఏరకం పండిస్తున్నారని రైతులను అడిగి తెలుసుకున్నారు. రైతులు పలు సూచనలు చేశారు. అనంతరం విలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతు సొంత పొలం కలిగిన ప్రతి రైతు 12 అంకెల విశిష్ట గుర్తింపు సంఖ్య పొందాలని ఇందుకోసం వ్యవసాయశాఖ అధికారుల ద్వారా రిజిష్ట్రేషన్ చేసుకోవాలని ఈ గుర్తింపు సంఖ్య సబ్సిడీలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాలైన పిఎం కిసాన్ అన్నదాత పంట నష్టం సున్నా వడ్డీ మొదలగు పథకాలకు అర్హులు అవుతారని తెలియజేశారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మదల్చిన వారు ఈ క్రాప్‌లో ఈకేవైసి నమోదు చేసుకోవాలని అప్పుడే కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్మదల్చిన వారు ఈ క్రాప్‌లో ఈకేవైసి నమోదు చేసుకోవాలని అప్పడే కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకునే అవకాశం ఉంటుందని ఈ నమోదుకు ఈ నెలాఖరు వరకు గడువు ఉందని తెలియజేశారు. ఏడిఏలు నర్సోజిరావు, శివనాయక్‌లు మండల వ్యవసాయాధికారి జహీర్ రైతులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నడి బ్రహ్మోత్సవాలు సమన్వయముతో పనిచేసే విజయవంతం చేయాలి



**బిట్రగుంట ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కావలి శాసనసభ్యులు దగుమాటి.వెంకట కృష్ణారెడ్డి చెప్పారు. కొండ బిట్రగుంట బ్రహ్మోత్సవాల సందర్భంగా మంగళవారం కావలి ఆర్డిఓ వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్చి 9 నుండి 15వ తేదీ వరకు జరగనున్న ఈ బ్రహ్మోత్సవాలను డివిజన్ మండల స్థాయి అధికారులు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. ప్రతి ఏడాది ప్రతిష్ఠాత్మకంగా జరిగే ఈ ఉత్సవాల్లో ఎలాంటి అవాంతరాలు జరగకుండా తెలుగు రాష్ట్రాల నుండి విచ్చేసే లక్షలాదిమంది భక్తులకు అసౌకర్యంకలుగకుండా చూడాలన్నారు. బ్రహ్మోత్సవాల్లో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా చూడాలని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు మెరుగైన రవాణా సౌకర్యం, తాగునీరు కల్పించాలన్నారు. పారిశుద్ధ్య విషయంలో ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని ఆయన సూచించారు. దాతల సహకారంతో వేసవి కాలం కావడంతో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. గత అనుభవాల దృష్ట్యా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ యంత్రాంగం మెరుగైన సేవలు అందించాలని కోరారు. రథోత్సవ సమయంలో ఇబ్బందులు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యలుగా ట్రయల్ రన్ చేపట్టాలన్నారు. భక్తుల వినోద కాలక్షేపం కోసం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించాల న్నారు..బ్రహ్మోత్సవాల సమయంలో ఉత్సవాలు నిర్ణీత సమయంలో జరిగేలా ఉభయకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి తోడ్పాటు తీసుకోవాలన్నారు. గత ఏడాది బ్రహ్మోత్సవాల సందర్భంగా తీసుకున్న చర్యల్ని అధికారులు వివరించగా మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆయన పలు సూచనలు చేశారు. ఆర్డీవో వంశీకృష్ణ మాట్లాడుతూ భక్తులకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక సిబ్బంది, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ డివిజనల్ అధికారులు ఎప్పటికప్పుడు మండల స్థాయి అధికారులతో మానిటరింగ్ చేయాలన్నారు. పోలీస్ యంత్రాంగం కూడా చోరీలు జరగకుండా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు బ్రహ్మోత్సవాల సమయంలో నాటు సారా విక్రయాలు మద్యం విక్రయాలు జరుగకుండా ఎక్సైజ్ శాఖ నిఘా పెట్టాల న్నారు, అంతకు ముందు శాసనసభ్యులు ఆలయంలోని శ్రీ స్వామివారి అమ్మవార్లకు ప్రత్యేక పూజా కార్యక్ర మాలు నిర్వహించారు ఈ సమావేశంలో కావలి డిఎస్పి శ్రీధర్, మండల తాసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, ఆలయ ఈవో అరవ రాధాకృష్ణ,, మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, మండల టిడిపి కన్వీనర్ మాలె పాటి నాగేశ్వరరావు,, డివిజన్ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు..

## సింగంశెట్టి అశోక్‌ను పరామర్శించిన పర్వతరెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** నెల్లూరు మెడికవర్ హాస్పిటల్లో అనారోగ్యానికి గురై చికిత్స తీసుకుంటున్న 14 డివిజన్ వైసిపి నాయకులు సింగంశెట్టి అశోక్‌ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నెల్లూరు నగర నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా సింగంశెట్టి అశోక్ ఆరోగ్య పరిస్థితి గురించి పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి భరోసానిచ్చారు. అనంతరం వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని చంద్రశేఖర్ రెడ్డి కోరారు. ఆయనతోపాటు చంద్రశేఖర్ రెడ్డి వెంట జిల్లా యువజన అధ్యక్షులు, కార్పొరేటర్ ఊటుకూరు నాగార్జున, వైసిపి నాయకులు గిరి రెడ్డి, సాకేష్ రెడ్డి, మహేష్, సలాం, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## మోకాలి మార్పిడి పరీక్షలు మెడికవర్లో ఉచితం

**- తక్కువ ఫీజుతో మోకాలు శస్త్ర చికిత్సలు**



**నెల్లూరు, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త-వైద్యం :** వయస్సు పైబడి మోకాలి నొప్పులతో బాధపడేవారు నెల్లూరులోని మెడికవర్ హాస్పిటల్‌లో ఉచితంగా నిర్వహించే ఆర్థో పెడిక్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవచ్చుని ఆ ఆసుపత్రి సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆసుపత్రిలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ధీరజ్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ వరకు మోకాలి మార్పిడికి సంబంధించి ఉచితంగా స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఇందులో భాగంగా ఉచితంగా డాక్టర్ కన్సల్టేషన్‌తో పాటు మోకాలు ఎక్స్ రే కూడా తీస్తామని వెల్లడించారు. ఈ పరీక్షల్లో మోకాలి మార్పిడి చేయాలని రిపోర్టు వస్తే వారికి అధునాతన పద్ధతుల్లో తక్కువ ఫీజులతోనే మోకాలి మార్పిడి ఆపరేషన్లు చేస్తామన్నారు. అధునాతన పద్ధతుల్లో చేసే మోకాలి మార్పిడి శస్త్ర చికిత్సలో నాణ్యమైన ఇంప్లాంట్స్‌ను వినియోగిస్తామని, ఐసీయులో కూడా ఉండాల్సిన పనిలేదన్నారు. త్వరగా కోలుకోవచ్చునని, కేవలం ఒక్క రోజులోనే నడవగలరని తెలియజేశారు. మోకాలి నొప్పులతో బాధపడే వారు ఉచితంగా నిర్వహించే ఈ స్క్రీనింగ్ పరీక్షలను సద్వినియోగం చేసుకుని నొప్పిలేని జీవితంలోకి అడుగుపెట్టాలని ధీరజ్ రెడ్డి సూచించారు.

## గంగవరం గ్రామంలో గీతాంజలి ఎన్ఎస్ఎస్ సేవా కార్యక్రమాలు



**కోవూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని గంగవరం గ్రామంలో విద్యార్థులు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు కూడా చెత్తాచెదారాలను తమ ఇష్టానుసారంగా ఎక్కడంటే అక్కడ పడవేయకుండా పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్త కుండీలను ఉపయోగించుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు గ్రామస్తులు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గ్రామంలో పేర్కొని ఉన్న తడి చెత్త పొడిచెత్త శుభ్రం చేసి ఎలక్ట్రానిక్, మెడికల్ వ్యర్థాలను తొలగించారు. కాలువలను పరిశుభ్రం చేసి బ్లీచింగ్ చల్లేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రవణ్‌కుమార్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ మురళీకృష్ణ, క్యాంపస్ మేనేజర్ సుధాకర్‌రెడ్డి, అధ్యాపకులు , విద్యార్థులు ఉన్నారు.

## జాబ్‌మేళా విజయవంతం



**కోవూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్, సీడాప్ సంయుక్తంగా మంగళవారం వైకేఆర్అండ్‌కే డిగ్రీ కళాశాలలో నిర్వహించి జాబ్‌మేళా విజయవంతం అయిందని డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామ్‌ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువత ఇటువంటి జాబ్‌మేళాను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మొత్తం ఈ జాబ్‌మేళాకు 37 మంది హాజరు కాగా అందులో 17 మందికి ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ డీఎస్‌డీవో అబ్దుల్ ఖయ్యూం ఎంపికైన వారిని ప్రత్యేకంగా అభినందించారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చెరువు భూములతో వ్యాపారాలు చేస్తే సహించం



**బిట్రగుంట ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు చెరువు భూ ములతో వ్యాపారాలు చేస్తే సహించము అని అధికారులు హెచ్చరించారు. కోవూరుపల్లి చెరువు పక్కన రియల్ ఎస్టేట్ వ్యాపారస్థుల చాలా మంది చెరువు భూములు ఆక్రమించుకొని వ్యాపారాలు చేస్తున్నారు. ఈవిష యంపై కోవూరుపల్లి చెరువు పక్కన 335, 333 సర్వేనంబర్ రోడ్డు పక్కన వారికి ఇచ్చిన స్థలం 12 ఎకరాలు అయితే దానిని 50 ఎకరాలు చేసి చుట్టూ గోడలు కట్టి చెరువు మధ్యన గోడలు కట్టి ఉండగా ఈవిషయంపత్రికలలో కూడా రావడం జరిగిందన్నారు. దాని మూలంగా ఒక ఎకరా, రెండు ఎకరాలు తొలగించడం జరగగా దాదాపు పూర్తిగా తొలగించాలని రాష్ట్ర లోకయుక్తలో చైర్మన్ జస్టిస్ లక్ష్మరెడ్డి నాయకత్వంలో ఉన్న వారికి దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఫిర్యాదు చేయడం జరగగా మంగళవారం రెవెన్యూ అధికారులు, మండల సర్వేయర్ వెంకటేశ్వర్లు, సచివాలయ అధికారులు, సర్వేనంబర్‌లలో కొలతలు తీసుకొని పరిశీలించారు. ఈకార్యక్రమంలో కోవూరుపల్లి రైతులు ఇందుపూరు రాము, నాటకరాణి భాస్కర్, దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి , ప్రసాద్, ఇంకా అనేకమంది పాల్గొన్నారు. బుధవారం కూడా సర్వే చేసి చెరువు భూములు అన్యాక్రాంతమైతే స్వాధీనం చేసుకుంటామని రెవెన్యూ అధికారులు తెలియచేసారు..

## బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



**బిట్రగుంట ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంటలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి అక్కడ బ్రహ్మో త్సవాల కోసం చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు అనంతరం ఈవో అరవ రాధాకృష్ణకు ఏర్పాట్ల విషయమై పలు సూచనలు చేశారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రముఖులు హాజరయ్యే అవకాశం ఉన్నందున వారికి ఇబ్బందులు లేకుండా సామాన్య ప్రజలు శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి శ్రీదేవి భూదేవి అమ్మవార్ల కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉత్సవ ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పలు శాఖల అధికారులతో సమీక్షానంతరం ఆదేశాలు జారీ చేశారు. ఆయన వెంట డివిజన్ మండల స్థాయి అధికారులతో పాటు కావలి కెనాల్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ కండ్లకుంట మధు బాబు నాయుడు, ఆలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మార్కెట్ నిర్మాణ పనులను పర్యవేక్షించిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ



**బుచ్చి ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి సహకారంతో బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న కూరగాయాల మార్కెట్ నిర్మాణాలను చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా ,కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పరిశీలించారు. నూతనంగా నిర్మిస్తున్న కూరగాయల మార్కెట్ నిర్మాణ పనులు పూర్తయ్యే వరకు వ్యాపారస్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూస్తామన్నారు. మార్కెట్ నిర్మాణం సందర్భంగా వ్యాపారస్తులు నష్టపోకుండా తాత్కాలికంగా ఏర్పాటు చేస్తున్న రేకుల షెడ్ నిర్మాణ పనులను త్వరతిగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను కోరారు. అనంతరం ఆమె బెజవాడ గోపాల్‌రెడ్డి పార్క్ పక్కన నిర్మిస్తున్న మున్సిఫల్ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. నూతన మార్కెట్ నిర్మాణంతో షాపులు కోల్పోయిన వ్యాపారస్తులు తమకు అండగా నిలిచిన చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీని అభినందించారు.

## శ్రీ కాళహస్తీశ్వర స్వామిని దర్శించుకున్న కోవూరు ఎమ్మెల్యే

**కోవూరు, ఫిబ్రవరి 18ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా కాళహస్తిలో వెలసి ఉన్న శ్రీ కాళహస్తీశ్వర స్వామిని మంగళవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దర్శించుకున్నారు. ఈ సం దర్భంగా ఆమెకు దేవస్థాన ఈవో సాదరంగా స్వాగతం పలికి జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీ కాళహస్తీశ్వర స్వామివారి ప్రత్యేక దర్శనం చేయి ంచి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనం తరం ఆమెకు స్వామివారి చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు ఉన్నారు.

## ఆత్మకూరు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే మేకపాటి పర్యటన నేడే



**ఆత్మకూరు, ఫిబ్రవరి18, ప్రభాతవార్త:** ఆత్మకూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి నియోజకవర్గంలో బుధవారం పర్యటిస్తారని మేకపాటి కార్యాలయ ప్రతినిధులు తెలిపారు. మధ్యాహ్నం 4గంటలకు ఏఎస్‌పేట మండలం హసనాపురంలో ఇటీవల మృతిచెందిన రాజవోలు సొసైటీ మాజీ చైర్మెన్ కల్లూరు ప్రభాకర్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని, 4.30గంటలకు మండల కేంద్రమైన ఏఎస్‌పేటలో ఇటీవల మృతిచెందిన కొల్లా వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని, సాయంత్రం 5గంటలకు మండలంలోని కొత్తపల్లి గ్రామంలో తిప్పిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి తల్లి ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబ సభ్యులను , సాయంత్రం 5.30గంటలకు మర్రిపాడు మండలం నందవరం వైసిపి నాయకులు రామ్మోహన్ తల్లి ఇటీవల మృతిచెందడంతో ఆ కుటుంబ సభ్యులను పరామర్శిస్తారని కార్యాలయ ప్రతినిధులు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ నాయుడు



**కావలిరూరల్, ఫిబ్రవరి18 ప్రభాతవార్త :** ప్రముఖ ఫిలిమ్ డైరెక్టర్ నిఖిల్ దంపతుల వివాహమహోత్సవం హైదరాబాద్ జూబ్లిహిల్స్‌లోని ఇస్కాన్ టెంపుల్‌నందు అంగరంగవైభవంగా జరిగింది. ఈ వివాహానికి మాజీ మున్సిపల్ ఛైర్మన్, ప్రజావైద్యులు డాక్టర్ యన్.ప్రభాకర్‌నాయుడు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ వివాహవేదుకల్లో అసోసియేట్ డైరెక్టర్ యన్.సాయివర్షన్, డాక్టర్ ప్రభాకర్‌నాయుడు వైద్యశాల పిఆర్ఓ అక్కిలిగుంట ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఏకగ్రీవం




**కోవూరు ఫిబ్రవరి 18 ప్రభాతవార్త :** కోవూరు మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక మంగళవారం ఏకగ్రీవంగా జరిగింది.. కోవూరు మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా పులి మల్లికార్జున కార్యదర్శిగా. గట్టుపల్లి శీను. సంయుక్త కార్యదర్శిగా చిన్ని జనార్ధన్ లు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు ఎంపికైన నూతన కార్యవర్గాన్ని డీలర్లు ప్రత్యేకంగా అభినందించారు

## ఘనంగా ఎంఎస్ లెదర్‌క్రాఫ్ట్ ప్రారంభం



**నెల్లూరు, ఫిబ్రవరి18 ప్రభాతవార్త-విద్య :** నగరంలోని స్థానిక దర్గామిట్ట ఎంజిబి మాల్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన ఎంఎస్ లెదర్ క్రాఫ్ట్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ వేదుకల్లో ముఖ్య అతిథిగా మదీనా వాచ్ అధినేత, అంతర్జాతీయహ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ రాష్ట్ర చీఫ్ జనరల్ సెక్రటరీ షేక్. ఇంతియాజ్ పాల్గొని రిబ్బన్ కట్‌చేసి ప్రారంహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇప్పటి వరకు మంచి క్వాలిటీ లెదర్ వస్తువుల కోసం నగరవాసులు బెంగుళూరు, హైదరాబాద్, చెన్నై వంటి మహానగరాలకు వెల్లవలసి వచ్చేదన్నారు. ప్రస్తుతం అలాంటి అవసరం లేకుండా లెదర్ చెప్పులు, బెల్టులు, బ్యాగులు, అత్యంత నాణ్యతతో ఇక్కడ లబిస్తున్నాయ్యార్లు. దుణాక నిర్వహకులు ముజీబ్ బెంగుళూరులో 20ఏళ్లకు పైగా లెదర్ ఫ్యాక్టరీల్లో పనిచేసిన అనుభనంతో ఇక్కట లెదర్ క్రాఫ్ట్‌ను ప్రారంభించటం జరిగిందన్నారు. పురవాసులు అందరూ ఆదరించాలని ఆయన కోరారు. షోరూం నిర్వాహకులు ముజీబ్ మాట్లాడుతు అత్యంత తక్కువ ధరలతో మంచి నాణ్య మైన లెదర్ వస్తువులను అందింటం తమ ప్రత్యేకత అని తెలిపారు. అందరికి అవసరైన అన్నీ రకాల లెదర్స్ ఒకే చోట లబిస్తాయని, అందరూ తమ షోరూంను సందర్శించి ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో షోరూం నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ విధ్యార్డులకు కళ్లజోళ్ల పంపిణీ



**కలిగిరి(కొండాపురం)పిబ్రవరి18, ప్రభాతవార్త ;** విద్యార్ధులకు విధ్యన బ్భిశం చదంలోఎదురయ్యే సమ స్యల్ని అధిక మించడం కోసం ప్రభు త్వం దృష్టి లోపం వివిధ పాఠశా లల విధ్యార్డులకు కళ్లజోళ్ల పంపిణీ చేయ డా అవి ఉదయగిరి శాస న సభ్యులు కాకర్ల సురేష్ చేతుల మీదుగా విధ్యా ర్డులకు అందజేశారు. మండల కేంద్రమైన కొండాపురంలోని ఎపి మోడల్‌స్కూల్ విద్యార్ధులకు, అదేవిధంగా కస్తూరిబాగాంధీ పాఠశాల విద్యార్దులకు, కొండాపురం హైస్కూల్ విద్యార్ధులకు యంఎల్ఏ మంగళ వారం కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా కాకర్లసురేష్ మాట్లాడుతూ బాలికలు విధ్యను చాలెంజ్‌గాతీసుకొని పోటీపరీక్షలలో దీటుగా నిలవాలన్నారు. అదేవిదంగా ప్రతి ఒక్కరూ విధ్యార్ధి దశనుండే మొక్కలు నాటేకార్యక్రమం చేపట్టాలని ,ప్రతి విధ్యార్ధి ఒక మొక్క నాటాలన్నారు. దాని బాధ్యతకూడా మీరే తీసుకోవాలన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బాలికలు బాలురకంటే ఎక్కువ మార్కులు సాదించాలని కన్నవారికి ,ఉపా ధ్యాయులకు మంచి పేరు ప్రతిష్టలు తెచ్చిపెట్టాలన్నారు. ఈసందర్భంగా తమ స్కూలుకువచ్చిన శాసన సభ్యు లను పాఠశాల ప్రిన్స్‌పాల్, కొండా పురం మాజీ జడ్పీటీసి సభ్యులు దామా మహేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం యంఎ ల్‌ఏ యం పిడిఓ కార్యాలయంలో అధికారులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టెలిపోన్ అడ్వజర్ కమిటీ సబ్యురాలుతాటికొండ అనూష, పోలినేని చంద్రబాబు, పోలినేని రమేష్, సర్పంచి మాచర్ల, యువత అధ్యక్షులు అశోక్, మాజీ యువత అధ్యక్షులు జాగర్లమూడి శ్రీనివాసులు, మామిళ్లపల్లి వెంకటరమణయ్య, యారవ క్రిష్ణయ్య, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆర్ పి ఐ పార్టీ జిల్లా నూతన కార్యవర్గం ఎంపిక



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఉమ్మడి నెల్లూరుజిల్లాకు సంబంధించి ఆర్ .పి .ఐ పార్టీ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్. మాబు అధ్యక్షతన మంగళవారం నగరంలోని స్థానిక గాంధీ బొమ్మ వద్ద ఉన్న ఆర్ పి ఐ జిల్లా కార్యాలయంలో నూతన కార్యవర్గం ఎంపిక జరి గింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాబు మాట్లాడుతూ కొత్త ఎన్నికైన జిల్లా , నగర , అనుబంధ సంస్థలు నాయకులు బాగా పనిచేయాలని సూచించారు. కార్యకర్తలు అందరూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనం తరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా పట్టపు రంగారావు, జిల్లా ఉపాధ్యక్షులుగా నేనావత్ రవి నాయక్, కే. ప్రసన్న కుమార్, బత్తల మధు, మహదేవా , డి ఎస్ ఆర్ సుబ్బారావు , కట్ట పోలయ్య , ఎస్.కె నౌషాద్ , కార్యదర్శులుగా గంటాజాన్ కిరణ్ , వజ్జా సుధాకర్ , ఒజిలి, భాస్కర్ , దాసరి రత్నం, ఎస్ కే నాగూర్ , కార్యనిర్వహణ కార్యదర్శిగా నంబూరు గణేష్ , జిల్లా అధికార ప్రతినిధులుగా ఐ.బి.టి.షేక్ షావుల్ హమీద్ , మల్లికార్జున్ గౌడ్ , ప్రచార కార్యదర్శిలుగా ఉప్పల మాలకొండయ్య ,జిల్లా కార్యవర్గ సభ్యులుగా భీమతాటి ఏడుకొండలు, ఎస్డి తాజుద్దీన్ , కె.చిరంజీవి, లీగల్ సెల్ జిల్లా ఇన్చార్జిగా అద్వకేట్ వెంకయ్య , నెల్లూరు జిల్లా మీడియా ఇన్ ఛార్జ్ బెల్లంకొండ ధనుంజయ, పార్టీ నెల్లూరు నగర అధ్యక్షు లుగా వల్లూరు ధనుం జయ , నగర ప్ర ధాన కార్యదర్శిగా ఎస్కె నసీర్ , అను బంధ సంఘాలు ఆర్.వై ఎఫ్. ఐ.యూత్ జిల్లా అధ్యక్షు లుగా ముసలి జయరాజ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రశాంత్ , జిల్లా కార్యదర్శి గా పుష్ప రాజ్ , ఆర్. ఎస్.ఎఫ్.ఐ స్టూడెంట్ జిల్లా అధ్యక్షులుగా దక్క చిరంజీవి, సీనియర్ సిటిజన్ విభాగం జిల్లా నాయకులు నిమ్మల సుబ్బయ్య గౌడ్ లను మాబు ప్రకటించారు. సీనియర్ నాయకులు ఆరికొండ సురేష్ కోవూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## జ్ఞాన జ్యోతి శిక్షణ విజయవంతం చేయాలి



**సైదాపురం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం విజయవంతం చేయాలని ఎంఎ డీఓ పురు షోత్తం శివకుమార్ తెలిపారు. మండల కేంద్రమైన సైదాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగన్‌వాడీ వర్కర్లకు 120 రోజులు సర్టిఫికేట్ కోర్సులో భాగంగా మంగళవారం మొదటి విడటగా శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని 3-8 సంవత్సరాల వయసు కలిగిన పిల్లల అక్షర గణిత పునాదులు అంగన్‌వాడీ కేంద్రాలేనని, వాటిని బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ దయాకరరావు, రాపూరు సీడీపీఓ సునంద, సూపర్‌వైజర్లు సౌజన్య, పాతిమా, రిసోర్సు పర్సన్‌లు రవి, ప్రసాద్, భాస్కర్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభ్యర్డులకు సమాచారం లేకుండానే ఇంటర్యూలు

**కలిగిరి, పిబ్రవరి18, ప్రభాతవార్త;** ప్రభుత్వం వివిధ కార్పోరేషన్లకు సంభందించి రుణాలకు ఆన్‌లైన్ అప్లికేషన్లు తీసురోగా అధికారులు మాత్రం అబ్యర్దులకు తెలియజేయకుండానే ఇంటర్యూలు నిర్వహి స్తునాన్రు. అబ్యర్దుల తెలిపిన వివిరాలు ఇలా ఉన్నాయి. ప్రభుత్వంకలిగిరి మండలంనందు, బిసి, కాపు, కమ్మ , రెడ్డి, వైశ్య, బ్రాహ్మణ కార్పోరేషన్లకు సంభందించి సబ్సిడీ రుణాలకోసం ఆన్‌లైన్ ద్వారా దరకాస్తులు ఈనెల 15 వరకు తీసుకున్నారు. తరువాత ఇటర్యూలు నిర్వహించాల్సి ఉండగా సంభందిత అధికారులు అబ్యర్దులకు సమాచారం చేరవేయకుండానే హడావుడిగా తెలిసిన ఇద్దరి ముగ్గురికి పోన్‌చేసి కలిగిరిపంచాయితీకి సంభందించి ఇంటర్యూలు జరిగాయని ఒక మెసేజ్‌ను పంపినారని అబ్యర్దులు వాపోయారు. తాము ప్రభుత్వంపై ఎన్నో ఆశలతో దరకాస్తులు చేసుకుంటే అధికారులు వారికి నచ్చిన వారికి పోన్లు చేసి ఇలా ఇంటర్యూలు ముగించడం అన్యాయంకాదా! అంటూ వాపోతున్నారు. దీనిపై ప్రభాతవార్త యంపిడిఓని వివరణ కోరగా పైఅదికారులు తమకు ఈనెల 16, 17, 18తేదీలలో ఇంటర్యూలు నిర్వహి ంమన్నారని ఒక్కకలిగిరికి సంభందించి 18వతేదీ 2గంటలకు ఇంటర్యూలు నిర్వహించామని ఇంటర్యూలు తెలియని వారికి 19వ తేదీకూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. 19వ తేదీ మండలంలోని మిగిలిన పంచాయి తీలకు ఇంటర్యూలు నిర్వహిస్తామన్నారు.

## ఆస్తి పన్ను బకాయిల వసూళ్లను వేగవంతం చేయండి

### డిప్యూటీ కమిషనర్ చెన్నుడు



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను, కొళాయి పన్నులు, ఖాళీ స్థలం పన్ను, మున్సిపల్ షాపు రూముల బాడుగల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి, వంద శాతం లక్ష్యాలను సాధించాలని డిప్యూటీ కమిషనర్ చెన్నుడు రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఎనిమిది సంవత్సరాల పైబడి బకాయి ఉన్న యజమానులను కలిసి బకాయిలు వసూలు చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు వారి నుంచి ఎందుకు వసూలు చేయలేదో సహేతుకమైన కారణాలను వివరిస్తూ నివేదికలను సంబంధిత రెవిన్యూ ఇన్స్పెక్టర్ ద్వారా కార్యాలయానికి అందజేయాలని ఆదేశించారు. సచివాలయాల పరిధిలో ప్రతి ఒక్క అడ్మిన్ కార్యదర్శి దైనందిన టార్గెట్లను నిర్దేశించుకుని పన్ను వసూళ్లకు సంబంధించిన వివరాలను సంబంధిత ఆర్.ఐ కి ప్రతిరోజు నివేదికలను తెలియచేయాలని సూచించారు. పన్నుల వసూళ్లకు ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు క్షేత్రస్థాయిలో ఆస్తిపన్ను వసూళ్ల కొరకు పర్యటించాలని సూచించారు. పన్ను బకాయిలు ఉన్న ప్రతి ఒక్క ఆస్తి యజమానికి నోటీసులు జారీ చేసి బకాయిలు రాబట్టేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా అందుబాటులో లేని భవన యజమానులను ఫోన్ ద్వారా సంప్రదించి ఆన్లైన్ పేమెంట్ చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని డిప్యూటీ కమిషనర్ కార్యాదర్శులకు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లకు సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెల 31వ తేదీ నాటికి నిర్దేశించిన లక్ష్యాలను వంద శాతం తప్పనిసరిగా ప్రతి ఒక్కరు వసూలు చేయాలని నిర్దేశించారు. మొండి బకాయిదారులను గుర్తించి మున్సిపల్ చట్ట ప్రకారం వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అందరి సహకారంతో "నక్ష " కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం : నుడా చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** అధునాతన డ్రోన్ సాంకేతిక విధానం ద్వారా నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో నిర్వహిస్తున్న సర్వే ద్వారా ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, అధికారులు, ప్రజాప్రతినిధులు అందరి సహకారంతో కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేద్దామని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలియజేశారు. భారత ప్రభుత్వం నేషనల్ జియోస్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్ నక్ష కార్యక్రమం అధికారిక ప్రారంభోత్సవాన్ని నెల్లూరు నగరపాలక సంస్థ కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి హాజరయ్యారు. కమిషనర్ సూర్యతేజ తో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం డ్రోన్ సర్వే పనితీరును సాంకేతిక విభాగం బృందాన్ని వారు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా "నక్ష" కార్యక్రమం అమలుతీరు, దాని ప్రయోజనాలను నిర్వాహకులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా నుడా చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 152 పట్టణ స్థానిక సంస్థలలో (యూఎల్ బి ) ఏకకాలంలో "నక్ష" నగర సర్వే ప్రారంభోత్సవ కార్యక్రమాలను మంగళవారం నిర్వహించనున్నారని తెలిపారు. అందులో భాగంగా పైలట్ ప్రాజెక్టు ప్రోగ్రాంగా నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో నగర సర్వేను నెల రోజుల పాటు నిర్వహించనున్నారని వివరించారు. కమిషనర్ సూర్య తేజ మాట్లాడుతూ నక్ష సర్వే ద్వారా పట్టణ భూమి రికార్డులను పూర్తిగా డిజిటలైజ్ చేసి జిఐఎస్ మ్యాప్ చేస్తారని, నిర్మాణాత్మక, పారదర్శక డేటాను నిర్ధారిస్తారని తెలిపారు. విపత్తు నిర్వహణతో పాటు, పర్యావరణ ప్రణాళిక, స్మార్ట్ సిటీ అభివృద్ధి కోసం సర్వే ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. స్పష్టమైన, నవీనీకరించబడిన యాజమాన్య రికార్డుల ద్వారా భూ వివాదాలను తగ్గించడం, చట్టపరమైన ప్రక్రియలను వేగవంతం చేయడం, ఆస్తి హక్కులను మెరుగుపరచడం వంటి ఉపయోగాలు ఉన్నాయని తెలిపారు. కోర్టు కేసులు, చట్టపరమైన డాక్యుమెంటేషన్, చారిత్రక భూమి డేటా విశ్లేషణలో సర్వే వివరాలు సహాయపడతాయని, వేగవంతమైన, సమర్థవంతమైన పట్టణ ప్రణాళిక సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఖచ్చితమైన భూమి డేటాను అందించడంతోపాటు, మెరుగైన జోనింగ్ నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, నగర విస్తరణను కనీస జాప్యాలతో అనుమతిస్తుందని తెలిపారు. "నక్ష" సర్వే నిర్వహణ ద్వారా రవాణా ప్రణాళిక, గృహనిర్మాణ ప్రాజెక్టులు, స్థిరమైన పట్టణాభివృద్ధిలో సహాయపడుతుందని, సమర్థవంతమైన విపత్తు నిర్వహణ ప్రణాళికలో ఉపయుక్తంగా ఉంటుందని కమిషనర్ వెల్లడించారు. పట్టణ స్థానిక సంస్థల యు ఎల్ బి పన్ను ఆదాయ సేకరణను మెరుగుపరుస్తుందని, పన్ను ఎగవేతను తగ్గిస్తుందని వివరించారు. అదనపు కమిషనర్ వై.ఓ. నందన్ అధ్యక్షతన జరిగిన డిప్యూటీ మేయర్ తహసీన్, కో ఆప్షన్ నెంబర్లు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, సిటీ ప్లానర్ హిమబిందు, డి.సి.పి పద్మజ, వివిధ మున్సిపాలిటీల కమిషనర్లు, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డ్ ప్లానింగ్ రెగ్యులైజేషన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.